

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 17

శనివారం 18-4-1964 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు



రాబడిపన్ను మినహాయింపు మొత్తం పెంపు: ఆర్థిక మంత్రి ప్రకటన

రు20 వేలవరకు ఆదాయంవున్న వారికి కొత్త సౌకర్యాలు

వివాహితులై ఇద్దరు సంతానమున్నవారికి మొదటి రు 4000 లపై పన్ను వుండదు

ఆదాయపు పన్నుగా చెల్లిస్తే 'యూన్యుయిటీ' పథకం వర్తించదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 :

స్వల్ప ఆదాయాలు గలవారికి ఆదాయపుపన్ను చెల్లింపు విషయంలో కొన్ని స్వల్ప సౌకర్యాలను ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో ప్రకటించారు. మొదట్లో పన్ను చెల్లించనవసరంలేని "స్లాబ్" కొద్దిగా పెంచబడింది. 1964-65 ఆర్థికసంవత్సరానికి చేసివున్న పన్నుల ప్రతిపాదనల అమలుకు వీలు నిచ్చే ఫైనాన్స్ బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ కృష్ణమాచారి ఈవిషయం వెల్లడిచేశారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: "ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి సాలుసరి డిపాజిట్ల పథకం అమలులోకొచ్చింది. అయితే వార్షిక ఆదాయం రు 15 వేలు అంతకుమించివుంటే అట్టివారు కొంత అదనపు ఆదాయపు పన్నును చెల్లిస్తే వార్షిక డిపాజిట్లు చెల్లించనవసరం లేదు. అయితే ఇలా ఏదో ఒకటి కోరుకోవడం అనేది ఆకర్షణీయంగా వుండనివ్వరాదు. అందుకే ఈ అదనపు పన్ను."

ఆదాయపుపన్ను సౌకర్యాలు రు. 20 వేల వరకు ఆదాయం వచ్చేవారికి వర్తిస్తాయి. పన్ను చెల్లించే అవసరంలేని "స్లాబ్"ను రు. 3 వేల నుంచి రు. 3200 వరకు పెంచారు. అయితే ఇది వివాహితులైన వ్యక్తులకు పిల్లలు లేని పక్షంలోను, మైనరుగావున్న భాగస్వామి లేని హిందూ అవిభక్తకుటుంబంవిషయంలోను, వర్తిస్తుంది అవివాహితులైన రు. 3300 నుంచి రు. 3600 వరకు 'స్లాబ్' పెంచబడింది. ఇది వివాహితులైన ఒకవిద్దను కలిగివుండేనూ, లేక ఒక మైనరు భాగస్వామిగా వున్న అవిభక్త హిందూకుటుంబానికిమాత్రమే వర్తిస్తుంది. ఇక పోతే, వివాహితులై ఒకబిడ్డను మించి కలిగివున్న వ్యక్తులకు ఈ"స్లాబ్" రు. 3600 నుంచి రు. 4 వేల వరకు పెంచబడింది. ఈ సూత్రం ఒకభాగస్వామి మించివుండే హిందూ అవిభక్త కుటుంబాలకుకూడా వర్తిస్తుంది.

"ఇతర మార్పులు: క్రొత్తగా దిగుమతి అయ్యే సెకండ్‌హ్యాండ్ యంత్రాలకు అభివృద్ధిరిబేటు వర్తింప జేయబడుతుంది. యంత్రాలను మూడవ షిఫ్ట్‌లో పనిచేయిస్తుంటే అప్పుడు దానికి అదనంగా డిప్రీసియేషన్ ఇవ్వబడుతుంది. ఇది మామూలు డిప్రీసియేషన్ రేటులో 50 శాతంవరకు వుండగలదు."

"పారిశ్రామిక రేయాన్ నూలుపై సుంకం రేటు (పరోక్షపన్ను) కి. గ్రా. 1 కి రు 4 నుంచిరు 2.67 న. పై. లకు తగ్గుతుంది."

"డిఫెండ్సు విధిగా వంపిసిచేయాలన్న సూత్రంనుంచి మినహాయింపు పరుకులు తయారుచేసే లేక ప్రాసెసింగుచేసే కలపెలకుకూడా ఇవ్వబడుతుంది. ఇవి పూర్తిగా తయారుచేయలేకపోయినవారే. అలాగే గనులకు, విద్యుదుత్పత్తి పంపిణీ సంస్థలకుకూడా ఈ మినహాయింపు వస్తుంది."

"ప్రస్తుతం అమలులోవున్న నిలు ధనల సమీక్షించి పారిశ్రామిక పెట్టుబడిసంస్థ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈ రెండూ కంపెనీలుగా పరిగణించబడవలసిరేదు. ఈ అవరోధం తొలగింపుకు సవరణ చేయబడుతున్నది."

"వార్షికడిపాజిట్ చెల్లించదలచినవారు అదనంగా ఆదాయపుపన్ను చెల్లించవలసి వుండే అదనపుపన్ను మొత్తానికి, గల తేడాలో 50 శాతంగా వుంటుంది."

"వార్షికడిపాజిట్ విషయంలో (గ్రంథకర్తలు, కళాకారులు, గాయకులు, తమ ఆదాయంలో 25 శాతం అదనపు డిపాజిట్‌గా చెల్లించేచాలు. స్టాంపు బిల్లులో ఇది 15 శాతంగా పేర్కొనబడింది. కాని దీనికిబదులు అలా చెప్పనక్కరలేదు."

"ప్రజలకు నిరుష్మమయిన ప్రతిపత్తం లేని కంపెనీలు, సరుకులు తయారీ తీక్ష్ణ ప్రాసెసింగు చేసేవి, వాటి మొత్తం ఆదాయం రు. 5 లక్షలకు మించరుండావుంటే మొత్తంపై పన్నురేటు మొదటి రు. 2 లక్షలకు 50 శాతం వుంటుంది."



న్యూయార్కులో "ప్రపంచ సంత" కు ప్రారంభోత్సవం జరిపే నిమిత్తము బయలుదేరి వెళ్ళడానికి ముందు శ్రీమతి ఇందిరాగాంధి పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీమతి పద్మజా నాయుడు, రైల్వేల మంత్రి శ్రీ దాసన్న గార్లతో మాట్లాడుతున్నప్పటి చిత్రం.

యుద్ధ విరమణ సరిహద్దు అతిక్రమణ

భారత్ గస్తీదళంతో పాకిస్తానీల పోరాటం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: నౌషేరాకు వాయవ్యంగా 15 మైళ్ళదూరంలో 20మంది పాయుధులైన పాకిస్తానీలు ఏప్రిల్ 13 న యుద్ధ విరమణ సరిహద్దు అతిక్రమించిట్లు ఇక్కడికి అందిన వార్తలమబట్టి తెలుస్తున్నది.

వారు సరిహద్దును అతిక్రమించిన ప్రదేశానికి 700 గజాల దూరంలో భారతదేశం గస్తీదళం ఒకటి వుంది. ఆ గస్తీదళం అపాకిస్తానీలపై కాల్పులు సాగించింది. పాకిస్తానీలు ఎదురు కాల్పులు సాగించారు. ఆ తర్వాత తిరిగి పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతంలోకి పారిపోయారు.

భారతదేశం వైపున ఎటువంటి నష్టము సంభవించలేదు.

ఈ అతిక్రమణ గురించి ఫిర్యాదు చేయబడింది.

'జలకేంద్ర' నౌక జలప్రవేశోత్సవం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 16 : హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మించబడిన (12600 డెడ్‌వెయిట్ టన్నుల) సరుకుల నౌక "ఎం. వి. జలకేంద్ర" కు శ్రీమతి ఇందిరాగాంధి నేడు జల ప్రవేశోత్సవం జరిపారు.

సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనికి నాను నిర్మించబడిన రెండవ నౌక "ఎం. వి. జలకేంద్ర". ఇలాంటివి మూడింటి నిర్మాణానికి సింధియా కంపెనీ హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రానికి ఆర్డరిచ్చినది. 'జలకేంద్ర'—జపాన్‌లోని కోబె నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మించబడిన "జలకీర్తి" రకం నౌక.

హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం అధ్యక్షుడు శ్రీ నాగేంద్రసింగ్ శ్రీమతి ఇందిరాగాంధికి, సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ జైరెక్టరు శ్రీమతి సుమతి మొరార్జీకి స్వాగతం చెబుతూ ఇలా చెప్పారు: "హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రము ఇప్పటికి మొత్తం 36 నౌకలను నిర్మించియిచ్చింది. వీటి మొత్తం (డెడ్ వెయిట్) బరువు 2 లక్షల టన్నులు. ఈ బరువు పరిమాణం చేయబడిన భారతీయ నౌకల మొత్తం బరువులో 18 శాతం. 1967-68 నుండి హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రము సాలీనా 6 నౌకలను నిర్మిస్తుంది. అందుకుగాను ఈ నౌకా నిర్మాణ కేంద్రమును విస్తరణము చేయడము జరుగుతున్నది. సాలీనా 6 నౌకలు నిర్మించే పథకము అమలుకు పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతుంది. జ్రైవిక్ పెంకెట్టులు తయారవుతుంది.

"జలకేంద్ర"కు జలప్రవేశోత్సవం జరుపవలసిందిగా శ్రీమతి ఇందిరాగాంధీని కోరుతూ శ్రీమతి సుమతి మొరార్జీ యిలా చెప్పారు: సింధియా కంపెనికి చెందిన 'జలదూత' 1927 లో గ్వాలియర్ పండిత మోతీలాల్ నెహ్రూ జలప్రవేశోత్సవం జరిపారు. హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మించబడిన "జలఉషస్" 1948 లో ప్రధాని నెహ్రూ జలప్రవేశోత్సవం జరిపారు. మనదేశంలో షిప్పింగ్ పరిశ్రమకు సంబంధించి శాస్త్రీయమైన పరిశోధనలు యింకా అభివృద్ధి చెందవలసి వున్నది.

శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ, షిప్పింగ్‌లో ప్రమాణపాత్రతను నిర్వహిస్తున్నందుకు సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీని అభినందించారు. మనదేశము యిప్పుడు 'యువెస్కో'తో కలిసి మహాసముద్రంలో పరిశోధనలు జరుపుతున్నదనీ, తత్ఫలితంగా ఫలితాలు అందరి ప్రయోజనానికి, అభివృద్ధికి ఉపకరిస్తాయనీ శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు.

రెవిన్యూమంత్రి అధ్యక్షతన

హైదరాబాద్, ఏప్రిల్ 17 : రాష్ట్ర ప్రభుత్వం నియమించనున్న పరిపాలనా సంస్కరణల సంఘానికి రెవిన్యూమంత్రి అధ్యక్షుడుగా పుంటారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

సప్తమ నౌకాదళం సంచారంపై పాక్-అమెరికాలమధ్య ఒప్పందం

ఈ విషయంలో భారత్‌పై విపరీత ప్రచారం నిల్పుదల: నౌకలు ఆగేందుకు కొన్ని రేవులలో సౌకర్యాలుకూడా ఇచ్చేసూచన

రావల్‌పిండి, ఏప్రిల్ 17 :

హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం సంచారాన్నిగురించి కొంతకాలం క్రిందటనే అమెరికా పాకిస్తాన్‌లమధ్య ఒప్పందం కుదిరినట్లు తెలియవస్తున్నది.

సప్తమ నౌకాదళం సంచారాన్నిగురించి పాకిస్తాన్ పార్లమెంటు సమీక్షిస్తుందని, అమెరికా చర్యపట్ల పాకిస్తాన్‌లో ఎటువంటి విమర్శనైనా కప్పిపుచ్చడానికి పాక్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, అయినా చివరకు కొన్ని పాకిస్తాన్ రేవులను ఈ నౌకలు ఉపయోగించుకోడానికి అనుమతి ఇస్తుందని కొందరు అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

భారతదేశం కోరికపై ఈ సప్తమ నౌకాదళం హిందూమహాసముద్రంలో సంచారం ప్రారంభం చేస్తున్నదన్న ప్రచార ధోరణిని గూడా ఇప్పుడు పాక్ అధికారులు నిరుత్సాహపరుస్తూవుండటం గమనించదగిన విషయంగా పేర్కొనబడుతున్నది.

పాక్ పార్లమెంటులో ఈ విషయంపై అధికారుల్లైనవారు చెప్పిన మాటలనుబట్టి ఈ రహస్యం కొంతవరకు విదితం అవుతున్నది. పాక్ పార్లమెంటులో శ్రీ అబ్దుల్‌పాక్ అనే సభ్యుడు ఈ సప్తమ నౌకాదళం వ్యవహారంపై ఒక నిరామతీర్మానాన్ని తెచ్చిపుచ్చినప్పుడు, ఈ నౌకాదళం సంచారాన్ని బట్టి, భారతదేశానికిని ఎటువంటి సంబంధమూలేదని సభాపతి వెంటనే నిజం చేశారు. అందుకుగాను ఆయన శ్రీ నెహ్రూ ప్రకటనలలోని భాగాలనుగూడా ఉదహరించారు.

భారతదేశంపై ఏ విధ్వంస విషయంపైనా అయినాసరే విపరీత ప్రచారం సాగించడం వలిగా పెట్టుకున్న పాకిస్తాన్ ఇప్పుడు ఈ సప్తమ నౌకాదళం సంచారం విషయంలో అటువంటి విపరీత ప్రచారాన్ని పూర్తిగా నిరుత్సాహపరచడం వంగతిని చూడగా, పాకిస్తాన్ అధికారులు, ఈ నౌకాదళం సంచారం విషయంలో, పాకిస్తాన్‌లో అనుకూలమైనవైఖరి ఏర్పడేట్లు చేయడానికి తంటాలుపడుతున్నట్లు విదితం అవుతున్నది.

పూర్వం భారతదేశాన్ని అమెరికా కీలుబొమ్మగా రూపించడానికి పాకిస్తాన్ ప్రచారం కొనసాగింది. ఇప్పుడు పాక్‌మంత్రి ఫజల్ ఖాదిర్ చౌదురి చెబుతున్న మాటలమబట్టి సప్తమ నౌకాబలం సంచారానికి పాకిస్తాన్ ప్రజలకు అనుకూలంగా లిప్పడానికేగాక, ఆ నౌకలకు పాకిస్తాన్ రేవులలో సౌకర్యాలు కల్పించేయకుగూడా తగిన పరిస్థితి ఏర్పడేట్లు చెయ్యడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు భావించబడుతున్నది.

(ఎ. పి. ఐ)

ముస్లింలపట్ల నెహ్రూ సానుభూతి

పత్రదానంకోసం 50 వేలు బహుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : ఈమధ్య జరిగిన అల్లర్లలో దెబ్బతిన్న ముస్లింలకు ఈద్-ఉల్-జుహా (ఏప్రిల్ 23) లోపల కొత్త బట్టలుకొని బహుమతిగా ఇచ్చేనిమిత్తం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఒరిస్సా ప్రధానికి ఒకచెక్కు, జంషెడ్‌పూర్ జిల్లా మేజిస్ట్రేటుకు ఒకచెక్కు, మొత్తం 50 వేల రూపాయలకు పంపించారు.

ప్రధానమంత్రి సహాయనిధిలోంచి ఈ మొత్తాన్ని ఇందుకుగాను శ్రీ నెహ్రూ పంపాయిందారు.

హైదరాబాద్, ఏప్రిల్ 17: ప్రభుత్వోద్యోగులందరూ 18 న ప్రదర్శనం జరపాలని ప్రభుత్వ సిబ్బంది సంఘాల సమష్టి చర్య సంఘం ఆదేశించింది.

దీనికిముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. సి. పాండ్ అధ్యక్షతను జరిగిన సమష్టి సిబ్బంది కుండలి సమావేశం అధికారవర్గం సమస్యలను చర్చించ నిరాకరించినట్లు చర్య సంఘం కన్వీనరు శ్రీ కె. వి. బాగేంద్ర ప్రకటించారు.

రష్యా ప్రధాని క్రుశ్చేవ్ 70 వ జన్మదినం

రాష్ట్రపతి, ప్రధానమంత్రుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 : రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ 70 వ జన్మదినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి, ప్రధాని ఆయనకు శుభాకాంక్షలను పంపించారు.

రాష్ట్రపతి సందేశంలో ఇలా ఉన్నది. "మీ 70 వ జన్మదినోత్సవ శుభసమయంలో భారత ప్రభుత్వం, భారత ప్రజలు, నేను మీ దీర్ఘాయురారోగ్యైశ్వర్యాలను కాంక్షిస్తూ మిమ్మల్ని అభినందిస్తున్నాం. ప్రపంచశాంతి స్థాపనలో సిద్ధహస్తులైన మీకు మీ సేవను కొనసాగించాలని కోరుకుంటున్నాం. మా దేశం, రష్యా మధ్య స్నేహసంబంధాలు మరికొంత పటిష్టం కాగలవని ఎదురు చూస్తున్నాం."

ప్రధాని సందేశంలో ఇలా ఉన్నది.

"ఈ శుభ సమయంలో నేను, భారత ప్రభుత్వంలోని నా సహచరులు శుభాకాంక్షలను అందచేస్తున్నాం, మీ దేశానికి ప్రపంచ శాంతి స్థాపన లక్ష్యానికి మీరు చేయవలసి వున్న అమూల్యమైన సేవద్వారా మీకు దీర్ఘాయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నాం.

"నిరీకరణమైన మీ సారథ్యంలో భారత్, రష్యా దేశాలమధ్య పరస్పర సహకారం, సహకారం నిస్వార్థంగా వృద్ధి చెందాయి. ప్రపంచ శాంతి లక్ష్యంలో, మన ఉభయదేశాల ఉమ్మడి ఆశయాల సాధనలో ఈ సంబంధాలు ఇంకా వృద్ధి చెందాలని కోరుకుంటున్నాం.

"మీరు నిర్వహిస్తున్న గురుతర బాధ్యతలలో మీకు సదా విజయం కలగాలని కోరుకుంటున్నాము."

భారత కమ్యూనిస్టుపార్టీ తాలూకు జాతీయ సంఘం శ్రీ క్రుశ్చేవ్‌కు జన్మదిన శుభాకాంక్షలను పంపింది.

సంఘం తరఫున శ్రీ ఎస్. ఏ. డాంగే పేజీ సందేశాన్ని పంపించారు. అందులో ఆయన కాశ్మీరు సమస్యవిషయంలో, గోవాకు దాస్యవిముక్తిని కల్గించిన సమయంలో శ్రీ క్రుశ్చేవ్ చేసిన సహాయాన్నిగూర్చి వివరించారు. శ్రీ క్రుశ్చేవ్ భారత్‌కు నిజమైన మిత్రుడని భారతీయులకు తెలుసునని, భారత్ అవసరాలు ఉన్నప్పుడల్లా ఆయన భారత్‌ను ఆదుకున్నారని శ్రీ డాంగే తమ సందేశంలో పేర్కొన్నారు.

ఆయన రష్యా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘానికి నాయకత్వం వహించిన ఈ దశాబ్ద కాలంలో శాంతి, ప్రజాస్వామ్యం, జాతీయ స్వాతంత్ర్యం, సామ్యవాదానికి సంబంధించిన అమోఘమైన విజయాలను సాధించారనికూడా సందేశం వెల్లడిచేసింది.

చైనా శుభాకాంక్షలు

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ మావ్‌సేటుంగ్, ఇతర చైనాకమ్యూనిస్టు నాయకులు శ్రీ క్రుశ్చేవ్‌కు జన్మదిన శుభాకాంక్షలను పంపినట్లు నిన్న నూతైనా వార్తాసంస్థ ప్రకటించింది.

సందేశంలో ఇలా ఉన్నది: "ప్రస్తుతం మార్క్సిజం, లెనినిజంకు సంబంధించిన అనేక విషయాలపై మీకు, మాకుఅభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ, సమైక్యతలేకుండా ఉన్నప్పటికీ ఇదంతా తాత్కాలికమని మేము దృఢంగా విశ్వసిస్తున్నాం.

"ఒకవైపున ప్రపంచ సంఘర్షణేద్దైనా వచ్చేపక్షంలో మన రెండు పార్టీలు, మన 2 దేశాలు, మనప్రజలు మన ఉమ్మడిశత్రువుతో పోరాటానికి నిస్సందేహంగా సమైక్యతతో కలిసి నిలబడతారు.

"మన సమైక్యతమచూసి సామ్రాజ్యవాదులు, అభివృద్ధి నిరోధకులు వణికిపోవాలి. వారికి పతనం తప్ప గత్యంతరంలేదు. మన ఉభయదేశాలమధ్య సమైక్యత, మైత్రి చిరకాలం వర్ధిల్లాలి."

సందేశంపై మావ్ సేటుంగ్ లియూ షావో—చి, చూఎన్—లై, చైనా ప్రధాని శ్రీ చౌ—ఎన్—లై సంతకాలు చేశారు.

తూ. పాకిస్తాన్‌లో మతహింస

మైజోగుట్టల జిల్లాకు వేలాదిబౌద్ధుల రాక

షిల్లాంగ్, ఏప్రిల్ 16 : తూర్పుపాకిస్తాన్‌నుంచి మైజోగుట్టలజిల్లాలోకి ఇంతవరకూ 7809 మంది కాందిశీకులు వచ్చారు. వీరిలో చాలామంది బౌద్ధులైన చక్మాలు.

మతపరమైన పీడనాకృత్యాలు, తూర్పుపాకిస్తానీ రైఫిల్‌దళములూ, పోలీసులూ జరిపిన ఇతర అత్యాచారాలవల్ల ప్రాణవిత్తమానాలకు భద్రతలేదనే భయంతో వారు తూర్పువిధంగా వచ్చివేసినట్లు తెలిసింది.

వీరికి ప్రభుత్వం సకలసహాయాలూ చేస్తున్నది.

పాకిస్తాన్‌లో భాద్దులను హింసిస్తున్నారనేది నిజంకానీ, అది భారతదేశం దురుద్దేశంతో చేస్తున్న ప్రచారమని కొంతలోపే పాకిస్తాన్ హైకమీషన్‌లో నిన్న ఒకప్రకటన చేసింది.

ఇందుకుకారణం అక్కడి 'డెయిలీ మిర్రర్' పత్రిక ఈనెల 13 న 'తూర్పుపాకిస్తాన్‌లో మతహింస; బౌద్ధులపరిస్థితి' అని పెద్దపెద్ద అక్షరాలశీర్షికలో ఒక వార్తను 13—వ తేదీన ప్రచురించివుండటమే.

నిన్న పాకిస్తానీ ప్రకటనను పురస్కరించుకొని ఆ పత్రిక మళ్ళీ ఇట్లా వ్రాసింది: తూర్పుపాకిస్తాన్‌నుంచి అల్పసంఖ్యాకుల నిర్వాసనం గురించి నిరంతరం వస్తున్నవార్తలు చూస్తే, అదికేవలం భారతదేశ ప్రచారం అని కొట్టివేయటానికి వీలుకేదని స్పష్టం అవుతోంది. పాకిస్తానీ హైకమీషన్ ఉద్యోగులు తమదేశంలో, ముఖ్యంగా తూర్పుప్రాంతంలో వెలువడే పత్రికలను తదితరాలు సంగతి సందర్భాలు వారికి బాగాతెలిసివుండేవి.

ఖన్నాతో త్యాగి చర్చలు

పునరావాసశాఖ మంత్రివదనని స్వీకరించిన మహావీర్‌త్యాగి నేడు, ఇంతవరకూ ఆ పదవిని నిర్వహిస్తున్న మెహర్‌చంద్‌ఖన్నాను కలుసుకొని పాకిస్తాన్ కాందిశీకులకు సంబంధించిన సమస్యలను చర్చించారు.

అటుపై ఆ అయనమంత్రిత్వశాఖ కార్యాలయానికి వెళ్ళి ఉద్యోగులతో పరిచయం చేసుకొని, వారితోకూడా కొంతసేపు ఆ సమస్యలను చర్చించారు.

సమితి సర్వప్రతినిధిసభ వాయిదా ప్రతిపాదన

అధ్యక్ష ఎన్నికల తర్వాత నవంబర్‌లో జరిపాలని తటస్థరాజ్యాల విజ్ఞప్తి

సంయుక్తరాష్ట్రాలు, ఏప్రిల్ 16 :—

ఈ ఏడాది సమితి సర్వసభ్య సమావేశపు అధ్యక్షుని ఎన్నికల తర్వాత నవంబర్‌లో జరపటానికి వాయిదావేయాలని 23 తటస్థరాజ్యాలు కోరినట్టు నేడు ప్రకటించబడింది.

ఈ రాజ్యాల ప్రతినిధులు సమావేశం ఈ విధంగా కోరటానికి నిర్ణయించుకున్నారు. సర్వసభ్య సమావేశం సాధారణంగా సెప్టెంబరు నెల మూడవ మంగళవారంనాడు ప్రారంభమవుతుంది. సర్వసభ్య సమావేశాన్ని వాయిదావేయడానికి సమితి సభ్యత్వరాజ్యాల మెజారిటీ ఒప్పంద సమితి కార్యవర్గ ఉపాధ్యక్షుడు కొరటావిజేకూడా తన నిర్ణయాన్ని కన్పించాడు.

అర్జెంటీనా, ఆస్ట్రేలియా, అఫ్గానిస్థాన్, బెల్జియం, బర్మా, కెనడా, చిలీ,

* వర్గప్రకటనలు *

ఇంజనీరింగు విద్య

వెలకు 120 రూ॥నుండి 220 రు. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, టైర్‌టెప్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, P.U.C. S.S.L.C; H.S.C; and Matric Pass or failed (boys&girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 N.P.,లు M.O పంపిన ప్రస్పెక్టస్ పంపబడును. Principal, B. T. & T. T. College, 6/17 Line, Brodipet, Guntur-2.

1913 ఇండియన్ కంపెనీల చట్టము విషయమై మరియు విజయరం ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ విషయమై (లిక్విడేషన్‌లో ఉన్నది)

1913, ఇండియన్ కంపెనీల చట్టము సెక్షన్ 208 E ని అనుసరించి, పై కంపెనీలోని మెంబర్ల జనరల్ మీటింగ్ విజయనగరం, కనుకుర్తివారి సత్రము నందు 13-5-1964 తేది ఉ॥ 11 గంటలకు జరుపబడునని గమనింప వలయును. ఈ సమావేశములో కంపెనీ వైండింగు విధానము యే విధముగా నిర్వహింపబడినది, ఆస్తి పరిష్కరింపబడిన విషయములో గల అకౌంటు వారిముందు వుంచబడును. లిక్విడేటరు ఇచ్చిన వివరణలు తెలుసుకోబడును. ప్రత్యేకమైన రిజల్యూషనునే కంపెనీ మరియు లిక్విడేటర్లు పున్నకములు, అకౌంట్లు, డాక్యుమెంట్లు పరిష్కరించుటకు తీర్మానించబడును.

తేది: 1964 ఏప్రిల్ 7.

(దాసరి పాపయ్య,)
లిక్విడేటరు.

సాహినీస్ - ఫోన్ : 41310
రాజకుమారి థియేటర్
పాండిబజార్, టి. నగర్-మద్రాసు
19-4-64 తేది ఆదివారం మ॥ 12 గం॥ తగ్గింపు రేట్లలో
జయసింహ (తెలుగు)
ఎన్. టి. రామారావు, అంజలీదేవి, ఎస్. వి. రంగారావు, రేలంగి, కాంతారావు మొ॥

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్
గాంధీ నగరం, విజయవాడ-3.
టెండరు నోటీసు.

గుంటూరు జిల్లా, మంగళగిరి సమీపములో గల నవులూరు గ్రామములో చేనుగ్గ ముంపు ఫ్యాక్టరీ స్థాపనకు ఒక షెడ్ నిర్మించు పనికి హైవేసు, పీ.డబ్ల్యు.డి., రైల్వేలు వగైరాలలో రిజిష్టరు అయి గుర్తించబడిన కంట్రాక్టర్ల వద్ద నుండి సీలు చేయబడిన టెండరు రేటు టెండర్లు తేది 5-5-64 సా॥ 3-00 గంటల వరకు యీ దిగువ వారిచే నిర్ణీతమైన ఫారములో తీసుకొనబడును. అదే రోజు సా॥ 4-00 గంటలకు టెండర్లు తెరువబడును.

పనియొక్క ఎస్టిమేటు విలువ :- రు. 1,13,000/-
చెల్లించవలసిన ధరావతు సొమ్ము : రు. 2,825/-

ధరావతు సొమ్ము విజయవాడ కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, విజయవాడలో ఆంధ్ర చేనేత సహకార సంఘమువారి ఖాతాకు జమ కట్టించి చలానా జత పర్చవలెను. టెండరు డాక్యుమెంట్లు సెట్టు 1 టికి రు. 10/- చొ॥ మా ఆఫీసులో చెల్లించి తేది 4-5-64 సా॥ 4 గంటల వరకు పొందవచ్చును. ధరావతు సొమ్ము చెల్లించకుండా పంపే టెండర్లు ఎట్టి పరిస్థితిలోను అంగీకరించబడవు.

విజయవాడ 16-4-64 } జి. సూర్యం, లిజిటెవ్ మేనేజరు.

ఏర్‌క్రాఫ్టు మెయింటినెన్స్ ఇంజనీరింగ్‌కు దరఖాస్తులు కావలెను

1964 జూలైలో ప్రారంభమగు ఎ.ఎమ్.ఇ. కోర్సునకు భారతదేశమంతటి నుండి, వయోపరిమితులు లేక, కనీసము థ్రీ యూనివర్శిటీ, యూరోపియన్ హైస్కూల్, సీనియర్ కేంబ్రిడ్జి కోర్సు పూర్తిచేసిన వారినుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి.

రెండు సంవత్సరము పాటు జరుగు యీ ఏర్‌క్రాఫ్టు మెయింటినెన్స్ ఇంజనీరింగ్ కోర్సు ఇండియన్ ఏర్‌క్రాఫ్టు రూల్సుప్రకారము ఎ. ఎమ్. ఇ. లైసెన్సు పరీక్షలకు, లైట్ ఏర్‌క్రాఫ్టు, ఇంజనులకు కావలసిన కేటగిరి ఎ. & సి. ం ఎ. ఎమ్. ఇ. లైసెన్సులను జారీచేయుటకును అవసరమైన కనీసపు పూర్తి థీరోటికల్ ఇంజనీరింగ్ అనుభవమును తెచ్చుకు తెచ్చుటకుగాను డైరక్టరు జనరల్ సివిల్ ఆవియేషన్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీవారిచే అనుమతించబడినది.

ప్రస్పెక్టసులు, జనరల్ నిబంధనలు, దరఖాస్తు ఫారములు, సవివరమైన సమాచారము మొదలగునవి క్రింది సంతకపుదారునకు రు. 2-50 లను ఎం. ఓ. పంపి పొందవచ్చును. ఉత్తరము అన్నియు పెద్ద విడిఅక్షరములలో లేక టైపువేయబడి వుండవలెను.

కాలేజీలో కృతార్థులయి మంచి యోగ్యతలు కలవారికి ఇండియాలోను విదేశములలోను 100% ఉద్యోగములు దొరుకును. ఎన్. పి. బ్యూజ్, ఎఫ్. ఐ. సి. ఇ., ప్రిన్సిపాల్,

సదరన్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ, లాజీ నగర్, చక్రపాణిపురం, కేరళరాష్ట్రం

దక్షిణ రైల్వే - గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. XEN/22

డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/బ్రిడ్జ్ ఓవర్ ఫెసిలిటీస్/దక్షిణ రైల్వే, గుంతకల్లు వారు యీ క్రింది పనికి సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

వరుస నెం.	పని వివరము	కంట్రాక్టు నమూనా విలువ	చెల్లించవలసిన ఎర్నెస్టు సొమ్ము
1.	నందబూరు-ఒక్కొక్కటి4యూనిట్ల వంతున 3 బ్లాకుల 1 వ టైపు నివాస గృహములను నిర్మించుటకు.	రు. 43,000/-	రు. 1075/-
2.	గుంతకల్లు — డివిజనలు ఆఫీసు భవనము విస్తరించు పనికి.	1,23,000/-	3075/-

టెండరు ఫారములు జారీ చేయుటకు ఆఖరు తేది :	6-5-64 మ॥ 12-00 గం.
డివిజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, గుంతకల్లువారికి ఎర్నెస్టు సొమ్ము డిపాజిటు చేయుటకు ఆఖరు తేది :	8-5-64 మ॥ 3-00 గం.
టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది :	11-5-64 మ॥ 2-30 గం.
టెండర్లు తెరచు తేది :	11-5-64 మ॥ 3-00 గం.

పై పనికి సంబంధించిన ఇరత వివరములు, టెండరు ఫారములు కావలసినవారు టెండరు ఫారము ఖరీదు క్రింద రు. 10/- లను డివిజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి గాని లేదా దక్షిణ రైల్వేమీది మరే స్టేషన్ మాస్టరునకు గాని చెల్లించి, పొందిన రసీదును దాఖలుపరిచి, ఎగ్జిక్యూటివ్ యింజనీరు/బ్రిడ్జ్ ఓవర్ ఫెసిలిటీస్, దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారములు యితరులకు మార్చరాదు.

గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, గుంటూరు-4.

టెండరు నోటీసు

ది గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటి లిమిటెడ్, మెడికల్ కాలేజి రోడ్డు, గుంటూరు-4 లో యున్న సొసైటి బిల్డింగ్ మొదటి అంతస్తు (1st floor) నిర్మించుటకు ఈ దిగువ నుదహరించిన బిల్డింగు మెటీరియల్స్ సప్లయి చేయుటకు రేట్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	వివరములు	కావలసిన మొత్తము పరిమాణము	ఫుల్‌లీకు రేటు
1.	క్వార్ట్జ్ సరళ ఇసుక	5000 ఘ. అ.	100 ఘ. అ.
2.	3/4" పగుళ్ళు లేకుండా రాయి	3600 "	100 "
3.	1/2" డిట్టో	300 "	100 "
4.	1/4" డిట్టో	100 "	100 "
5.	యిటుకలు	36000 నంబర్లు	1000 నెంబర్లు
6.	యిటుక జల్లి	1300 ఘ. అ.	100 ఘ. అ.
7.	నదదప్పు నెంకుడు "	33000 నంబర్లు	1000 నెంబర్లు
8.	సున్నము	520 ఘ. అ.	100 నెంబర్లు

పైన కావలయునని వుదహరించిన బిల్డింగు మెటీరియల్స్ ఉజ్జాయింపుగా జూపబడినవి. అవి కావలసినంతవరకు తీసికొనబడును.

కొటేషన్లు (రేట్లు) 30-4-64 తేది, మధ్యాహ్నము గం. 2-00లకు లోపు లిజిటెవ్ మేనేజరు, ది గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, P. B. No. 334, గుంటూరు-4, వారికి చేరవలెను. [illegible] తెలియజేయబడును.

గుంటూరు, 15-4-64. } వి. యస్. వెంకటేశ్వర్లు, బి. ఎ. లిజిటెవ్ మేనేజరు.

క్రీడారంగం

హైద్రాబాద్ వెస్టులో భారత్ వైపల్యం

ఒకమ్యాచిలో కెన్యా హాకీజట్టు ఆధిక్యత: 3-2 గోలులతో విజయం

హైదరాబాదు, ఏప్రిల్ 16:- బేగంపేటలోని పోలీస్‌హాకి స్టేడియంవద్ద నిన్న సాయంత్రం జరిగిన రెండవ హాకీ టెస్టులో కెన్యా హాకీజట్టు, భారత్‌ను 3-2 గోలులతో ఓడించి ఒక మ్యాచి ఆధిక్యాన్ని సంపాదించింది.

ఆట మధ్యలో ఉభయులూ చెరి రెండు గోలులతో సమ ఉజ్జీలుగా ఉన్నారు. గెలుపు గోలును రైట్ ఇన్ ఎడ్గార్ ఫెర్నాండెజ్ ద్వితీయార్థం ప్రారంభమైన రెండవ నిముషంలో కొట్టారు.

ప్రథమార్థంలో లెఫ్ట్ బ్యాక్ ధరమ్‌సింగ్ ఒక షార్ట్ కార్నర్‌ను గోలు క్రింద పరివర్తించినప్పుడు భారతీయులు పైచేయిగా ఉన్నారు. తరువాత 17వ నిముషంలో లెఫ్ట్‌ఇన్ పారిపాల్, సెంటర్ ఫార్వర్డ్ బల్‌బీర్‌సింగ్ నుంచి వచ్చిన బంతిని అందిపుచ్చుకొని గోలు చేయటం ద్వారా ఈ ఆధిక్యతను మరింత పటిష్ఠం చేశారు.

పిమ్మట కెన్యారైట్ ఔట్ హెల్డరీ, 20వ నిముషంలో గోలుకొట్టి ఈ ఆధిక్యాన్ని తగ్గించారు. తరువాత కెన్యా జట్టు నాయకుడు అవతార్‌సింగ్, షార్ట్ కార్నర్ నుంచి కొట్టిన బంతిని 'భారత్ కస్టోడియన్ లక్ష్మణ్ అద్భుతంగా అడ్డుకున్నారు. అయితే కెన్యా లెఫ్ట్ ఔట్ మెండోకా, అదే బంతిని దొరకి పుచ్చుకొని గోలు కొట్టి తమ జట్టును సమపాయాకు తెచ్చారు.

రాత్రి ప్రకటించిన భారత జట్టులో నాలుగు మార్పులు చేయవలసి వచ్చింది. బొంబాయివద్ద తొలి టెస్టులో రెండు గోలులు కొట్టిన మహిందర్‌లాల్, మరో ఆటగాడు ఐ. హెచ్. ఖాన్‌లు ఈ టెస్టుకు పోజరు కానందువల్ల స్థానికులైన హర్‌బీందర్‌సింగ్, బందూపాటిల్‌లను వేసుకొనవలసి వచ్చింది. కొద్ది సంవత్సరాల క్రిందట భారత్ తరపున ఆడివున్న సత్యనారాయణ, మ పామూల్‌లను ఈ జట్టులో మిగతా రెండు స్థానాలను రైల్వే ఆటగాడు బల్‌బీర్‌సింగ్ (జూనియర్) జోగీందర్ సింగ్‌లతో భర్తీ చేశారు.

ఇక కెన్యా మొదటి టెస్టులో భారత్‌ను ద్రా చేయగలిగిన జట్టునే యదాతథంగా పరదేశులు చక్కని కలిసికట్టుతనంతో ఆడారు. వారి రక్షణ వ్యూహం అభేద్యం బంతిని గోలు క్రింద మలచటంలో వారు అంత ప్రతిభను ప్రదర్శించ లేదనిపించింది. లేక పోతే ఇంకా పెద్ద తేడాలో విజయం సాధించగలిగి ఉండేవారు.

జట్టు : కెన్యా— పాలీధార్జి ఆందోనీ నాజ, అవతార్‌సింగ్, సంతోషిసింగ్, సూర్జిత్‌సింగ్ పానేసర్, సిల్వెస్టర్ ఫెర్నాండెజ, హిల్లరీ ఫెర్నాండెజ, ఎడ్గార్ ఫెర్నాండెజ, ఎగ్‌బర్ట్ ఫెర్నాండెజ, రేనాల్డ్ డిసూజా ఆలా యసియస్ మెండోంకా.

భారత్ : లక్ష్మణ్, ప్యారాసింగ్, ధరమ్‌సింగ్, సత్యనారాయణ, రాజీందర్ సింగ్ మహమూద్, బల్‌బీర్‌సింగ్ (జూనియర్), జోగీందర్‌సింగ్, బల్‌బీర్‌సింగ్ (సీనియర్) పారిపాల్, టోపో.

భారత స్కూళ్ల క్రికెట్ జట్టుకు మరో విజయం

కొలంబో, ఏప్రిల్ 16 : ఇక్కడ పర్యటిస్తున్న భారతస్కూళ్ల క్రికెట్‌జట్టు మొరాతువా స్కూళ్లను 68 పరుగులతో వోడించింది. ఈ ఒక రోజు మ్యాచి, ఇక్కడికి 16 మైళ్ల దూరంలో ఉన్న మొరాతువా వద్ద జరిగింది.

భారతీయులు ఎనిమిది వికెట్లను డిక్లేర్ చేసి 198 పరుగులు చేయగా మొరాతువా స్కూళ్ళు 130 పరుగులకు ఆలవుట్ అయినారు.

బళ్ళారి జిల్లా జడ్జి వారి కోర్టులో

I. No. 2 of 63

పిటిషనర్:- మనోహర్‌లాల్ పి. మెహతా

రెస్పాండెంట్లు :-
(1) M/s అడ్విప్ట్ & కంపెనీ లిమిటెడ్.
(2) మారిస్వామప్ప ఎస్. రత్నయ్య
(3) శంకర్ మర్కంటైల్ కార్పొరేషన్
(4) సాంబశివ రెడ్డి
(5) కల్వస వి. పా
(6) ప్రఫుల్‌కుమార్ నానావతి
(7) రాక్ ఆటోమొబైల్స్.

బహిరంగ నోటీసు

ఇందుకు సంబంధించినవారికి తెలియ చేయడమేమనగా పైన తెలిపిన కోర్టు 18-2-64 తేది ఉత్తరువు మేరకు పిటిషనరు విచారణకై ఇన్‌సాల్వన్సీ దరఖాస్తు చేసినందున, దీనిని 1-6-64 తేది నాటికి 5 మరియు 6వ రెస్పాండెంట్లు హాజరు కోరుకు నాయిదా చేయబడినది. వారు ఆ తేదీ నాటి ఉ॥ 11 గంటకు హాజరుకావలసి ఎక్కువాళ్ళ సీరు చేసుకున్న

సి. భీమప్ప చెట్టి, బి.ఎ.బి.ఎల్., వారి తరఫు వకీలు.

పంజాబ్ పోలీస్ కలకత్తాజట్లు డ్రా

బొంబాయి గోల్డుకప్ హాకి

బొంబాయి, ఏప్రిల్ 16 : గోల్డ్‌కప్ నాకౌట్ టూర్నమెంటు తొలి సెమీఫైనల్ పోటీలో కప్పు విజేతలైన పంజాబ్ పోలీస్, కలకత్తా కస్టమ్స్‌జట్టు ఆట డ్రా అయింది. ఎవరూ గోలు చేయలేదు.

సెమీఫైనల్‌లో రబీ వెంకటేశం

సింహళ జాతీయ టెన్నిస్

కొలంబో, ఏప్రిల్ 16 : నుదారావిలియా వద్ద జరుగుతున్న సింహళ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో భారత ఆటగాళ్లు శ్యామ్ ఎమోత్రా, రబీవెంకటేశంలు సెమీఫైనల్లో ప్రవేశించారు.

సెమీ ఫైనల్‌లో వీరిద్దరు, బెర్నార్డ్ పిలటో, రాజా శ్రీమాదీలతో ఆడవలసి ఉంది.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఏప్రిల్ 17

(శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

11. తెల్లజొన్నలు	48/51
12. చౌకజొన్నలు	40/44
13. పచ్చజొన్నలు	39/41
14. వరుసు	115/140
15. కందులు	74/76.50
16. ఎర్రకందులు	65/73.75
17. పెసలు	64/72
18. మినుములు	63/68
19. అలసందలు	
20. శనగలు	59/61
21. ఉలవలు	34/35
22. బిల్లము	53/58
23. మిర్చి	170/203
24. చింతపండు	65/80
25. ఉలిగడ	12/15.30
26. గోధుమలు	74/90
27. పిర్రగోధుమలు	60/62
28. మొక్క గోధుమలు	60.00
29. కుసుమలు	53/56
30. నువ్వులు	115/125
31. ఇలాతి పలుకు చిన్నవి	80/88
32. ఇలాతి వప్పు పెద్దది	116/117
33. ఆముదాలు	62/65.25
34. పత్తి గింజలు	34/39
35. నూనె	19.62
36. పెద్ద కందిపప్పు	98/103
37. చిన్న కందిపప్పు	90/95
38. పెసరపప్పు	90/92
39. శనగ పప్పు	92/95
40. సీన శనగ పప్పు	72/73
41. మినుపప్పు	80/81
42. లంక పప్పు	67/68
43. ధనియాలు	125/140
44. ఇలాతికాయ	80/84

వెండి మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 17: నల్లమల్లా రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 43080.

1. వెండి 1కిలోగ్రాము	రు. 255-00
2. వెండి 10 గ్రాములు	రు. 2-60

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఏప్రిల్ 17 :

వెండి కిలోగ్రాం	రు. 265.00
వెండి చిల్లరధర (10 గ్రాములకు)	2.68

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు రెడి రు)	198.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా) రు.	29.50

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరువత్తూరు రు.	145.00

వేరుశెనగ కాయలు

మేలురకం వంట 80 కిలోగ్రాం

బోల్డు	
సుపీరియర్	
శీతాకాలపు వంట	రు. 81-00
కొడైపట్నాటి	రు. 77-50

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రా)

క్విలన్ యం. యస్.	రు. 47.50
ఆలోవ్	రు. 46.50
రాజా	రు. 46.50

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, ఏప్రిల్ 16 : నాయిదా ధరలు నేడు ఇలా వున్నవి.

ప్రారంభం ధర	34 22
ముగింపు ధర	34.22

రాబడిపన్ను వసూలు సులభంచేసే సవరణ

త్వరలోనే బిల్లు: లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 :

రాబడిపన్ను వసూలు సులభం అయేటట్లూ, ఎగవేసేవారు తప్పక శిక్షించబడేటట్లు రాబడిపన్నుచట్టాన్ని సవరించ దలచారనీ, పార్లమెంటు ప్రస్తుతసమావేశంలోనే ఇందుకు సంబంధించిన బిల్లు రాగలదనీ ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో చెప్పారు.

ఆర్థిక మంత్రిత్వశాఖ ఖర్చు పద్దుపై చర్చకు జవాబిస్తూ శ్రీ కృష్ణమాచారి నాల్గవ ప్రణాళిక గురించి మనం ఇప్పటినుంచీ శ్రద్ధ వహించాలనీ, అందుకనే తాము అదెట్లా ఉండాలనే విషయమై ప్రధాన మంత్రికీ, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షునికీ తమధ్య లేఖలు వ్రాశారనీ కూడా అన్నారు. ప్లానింగ్ కమిషన్‌తో గానీ, సహచరులతో గానీ తమకు మూల సిద్ధాంతాలపై అభిప్రాయభేదం ఏమీ లేదని కూడా ఆయన అన్నారు.

శ్రీ కృష్ణమాచారి ఉపన్యాసం తర్వాత సభవారు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఖర్చు పద్దును ఆమోదించారు. ఆటుపైన ఆణుశక్తి శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, లోక్‌సభ, రాజ్యసభ, ఉపరాష్ట్రపతి కార్యాలయాలకు సంబంధించిన ఖర్చు పద్దులన్నీ కూడా చర్చ లేకుండా సభ ఆమోదం పొందాయి.

అంతకుముందు చర్చలో సభ్యులు వ్యవసాయం పట్ల అధిక శ్రద్ధ వహించాలనీ, వివిధ అభివృద్ధి పథకాల ఫలితాలు సామాన్య మానవుని అనుభవానికి వచ్చేటట్లు చేయాలనీ ఆర్థికమంత్రిని కోరారు. ఆర్థిక వ్యవస్థలో గుత్త యాజమాన్యం ప్రబలుతున్న ధోరణి విమర్శకు గురి అయింది. ఇప్పుడు కమిషన్ విచారించవలసినదేమీ లేదనీ, ప్రభుత్వ చర్యే ముఖ్యమనీ ఒకరు అన్నారు.

ఆర్థిక ద్రవ్య వ్యవహారాలను ప్రత్యేకంగా చూసేందుకు పార్లమెంటు తన సభ్యులతోనే మరొక చిన్న పార్లమెంటును ఏర్పరచాలని ఒకరు సూచించారు.

పన్నులు ఎగవేసే వారిపై తీవ్ర చర్యలు తీసుకోవాలని కొందరు సూచించారు.

ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు ఎస్. ఎస్. ద్వివేది బర్డ్ అండ్ కంపెనీ వ్యవహారాలలో 30 లక్షల రూపాయల వరకూ దొంగ పద్దులు ఉన్నవనీ, ఆ కంపెనీ తాలూకు లేఖలలో ఒక మాజీ ముఖ్యమంత్రి పేరూ, ఒక మాజీ ఆడిటర్ జనరల్ పేరూ ఉన్నవనీ ఆరోపించారు.

స్వతంత్రసభ్యుడయిన ఎస్. ఎం. జెనర్జీ ఆకలికీ, అగ్రహానికీ మధ్య గల 'హద్దు' అనాటికానాడు సన్నగిల్లి పోతున్నదనీ, అది అంతరించినవాడు దేశం అరాజకంపాలు అవుతుందనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

శ్రీ కృష్ణమాచారి చర్చకు జవాబిస్తూ ఇంకా ఇట్లా అన్నారు : ఈ మంత్రిత్వ శాఖ గత సంవత్సరం చేసిన పనికి నేనూ, నాకు పూర్వం ఈ పదవిలో ఉన్నవారూ కూడా గర్విస్తున్నాము. నాకు పూర్వం ఉన్నవారు ప్రత్యక్షపు పద్దులవల్ల 440 కోట్లు ఆదాయం అంచనా వేశారు. నేను ఆ అంచనాను 510 గా సవరించాను. తీరా సమాళ్లు 521 కోట్లో అంతకుమించో ఉండేటట్లు ఉన్నాయి. ఉద్యోగులు కష్టపడి పనిచేసి నందువల్లనే ఇది సాధ్యం అయిందనాలి. బాధిస్తున్నారనీ, అవినీతిపరులనీ అనేకవిధాల నిందించబడుతున్న ఉద్యోగులు చేసిన ఈ సత్కృషిని సభవారు మెచ్చుకొంటే వారికి ఉత్సాహం కలుగుతుంది. 291 కోట్ల సమాలుకాని సొమ్ము ఉన్నదంటే అది కొన్ని కోర్టు వ్యవహారాలవల్ల అట్లా ఉంది. ఒక హైకోర్టులోనే 501 పిటిషన్లు ఉన్నాయంటే ఇందులోని అసలు విషయం గ్రహించవచ్చు. ఖజానా అవసరాలకూ, వ్యక్తుల హక్కులకూ మధ్య ఒక విధమైన సయోధ్యను సాధించవలసి ఉంది. అది పార్లమెంటు ప్రస్తుత సమావేశం ముగిసేలోగానే సాధ్యం కాగలదని ఆశిస్తున్నాను.

బర్డ్ అండ్ కంపెనీ వ్యవహారం విషయం విచారణలో ఉంది కనుక నేనేమీ చెప్పజాలను. ఆ విచారణ పూర్తి కావటంతోటే తత్ఫలితాన్ని ఈ సభముందు ఉంచగల మనుకొంటున్నాను. అయితే ఆ వ్యవహారాలతో ఏ మంత్రికి గానీ, లేదా ఏ మాజీ ఉన్నతోద్యోగికిగానీ ఎట్టి సంబంధం లేదని స్పష్టం చేస్తున్నాను.

మంత్రుల కుమారులు ప్రయివేటు కంపెనీలో ఉద్యోగులుగా ఉండటం గురించి ఎవరో ఏదో అన్నారు. మంత్రుల కుమారులు కూడా జీవించాలనేది ఎవరూ మరచి పోరాదు. తన తండ్రి మంత్రి అవుతాడని కలలోనైనా అనుకోనకముందే తాను ఇక కంపెనీలో పనిచేస్తున్నట్లు ఇటీవల సత్రికలో ప్రస్తావించబడిన ఒక 'మంత్రి కుమారుడు' నాకు ఈమధ్య జాబు వ్రాశాడు.

విదేశ పెట్టుబడులు మన సాంఘిక లక్ష్యాలకుగానీ, అభివృద్ధికిగానీ ఆటంకం అవుతాయనే అభిప్రాయంతో నేను ఏకీభవించజాలను.

జీవిత భీమా సంస్థ తన సిబ్బందితో మరింత మంచి సంబంధాలు కలిగి ఉండేటట్లు చేయాలని ఒకరు అన్నారు. ఆ సంస్థతో నా అనుభవం అందరికీ తెలిసిందే. అందుచేత దాని వ్యవహారాల్లో కలుగజేసుకోవటం అంటే నాకు జంకు ఎక్కువ. ఇటువంటి స్వతంత్ర సంస్థలకూ ప్రభుత్వానికీ, పార్లమెంటు సంఘాలకూ ఆ సంస్థలకూ మధ్య ఎటువంటి సంబంధాలు ఉండాలో, ఆ సంస్థల వ్యవహారాలలో ప్రభుత్వం వంతవరకు కలుగజేసుకోవచ్చో బాగా ఆలోచించి నిర్ణయించుకోవలసి ఉంది

మద్రాస్, ఏప్రిల్ 16: శ్రీ కె. పి. కోసల రాం యం. యల్. ఎ. కుమార్తె విమ్లా (15) నిన్న ఉదయం పాఠశాలకని మంద పల్లిలో మరిపోయింది.

శ్రీ ఎం. నటేశన్
(మద్రాసు హైకోర్టు కొత్త న్యాయమూర్తిగా నియమితులైన న్యాయవాది.)

కొత్త హోల్‌సేల్ మార్కెట్

మద్రాస్, ఏప్రిల్ 17: కేరళపిళ్ళపార్కులో పర్వతప్రదేశానికి సౌకర్యాలతో కూరగాయల టోకుమార్కెట్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను నిన్న సాయంత్రం కార్పొరేషన్ కౌన్సిల్ ఆమోదించింది. మేయరు శ్రీ ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. పాల్టు కోటాయిస్సుకు దగ్గరగా ఈ మార్కెట్ రెడి, రోడ్డుకు దగ్గరగా వుంటుందని తీర్మానము ప్రతిపాదించిన శ్రీ వి. సుబ్రమణ్యస్వామి చెప్పారు.

బస్సు ఛార్జీలను తగ్గించాలి

మద్రాస్, ఏప్రిల్ 16 నగరములో బస్సు ఛార్జీలను రెండవస్టేజి, ఆ తరువాత స్టేజీలకు 4 పైసలనుండి 3 పైసలకు తగ్గించాలని బస్సుప్రయాణికుల సంఘం ఆదివారం నాడు శ్రీ సి. ఆర్. రామస్వామి అధ్యక్షతను సమావేశమై కోరారు. ఒకచోటనుండి మరొకచోటుకు ఏ మార్గము ద్వారానైనా ప్రయాణము చేయుటకు వీలుగా సీజను టికెట్లు ఇవ్వాలనికూడా సూచించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, ఏప్రిల్ 19

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

6—30 సుప్రభాతం, 6—45 (విజయవాడనుండి రిలే), 7—15)విజయవాడ నుండి రిలే), 7—45 ఆందోళి మాత్యూస్: వయొలిన్, 8—15 లలితసంగీతం : షేక్ మహబూబ్, బృందం, 8—30 సుబద్ధ సంగీత్: జి. ఎస్. దంతాలే, 8—45 పిల్లలకు పాటలు, 9—00 బచ్చేం కేలియ.

మ. 12—30 చిత్రజగత్, 1—00, రంగవల్లి, 2—00 ప్రాచీన్ సంగం సంగీత్ 2—20 బాలవినోదం, 3—00 (విజయవాడ నుండి రిలే).

సా. 6—00 స్థానిక ప్రకటనలు 6 20 నగరవాణి, 7—15 స్వీయ కవిత (ఉర్దూ) 7—30 ఆకాశవాణి సాహిత్య సమారోహ్ (తెలుగు), 8—45 ప్రసంగం (హిందీ) 8—55 ఢిల్లీ వలె, 9—30 (లక్నో నుండి రిలే) 10—35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ. 6—30 ఎ వలె 7—45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8—00 ఎ వలె, 8—30 వి. సరస్వతి: వీణ,

(42.02 మీటర్లు)

మ. 12—30 ఎ వలె, 2—10 కదంబం 2—20 ఎ వలె.

(60.12 మీటర్లు)

సా. 6—00 ఎ వలె 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ఎ వలె, 8—45 'అలిఫ్‌లైలా', 8—55 ఎస్ శి, 9—30 సంగీతామృతం, 10—30 ఎ వలె, 10 35 ప్రసార సమాప్తి.

కడప

(252.1 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6—00 నుండి రా. 9—30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6—30 ఎ వలె 7—45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8—00 ఎ వలె, 8—30 వి. సరస్వతి: వీణ,

(42.02 మీటర్లు)

మ. 12—30 ఎ వలె, 2—10 కదంబం 2—20 ఎ వలె.

(60.12 మీటర్లు)

సా. 6—00 ఎ వలె 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ఎ వలె, 8—45 'అలిఫ్‌లైలా', 8—55 ఎస్ శి, 9—30 సంగీతామృతం, 10—30 ఎ వలె, 10 35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6—30 శుభోదయం, 6—45 భక్తిరంజని, 7—15 సంగీత శిక్షణ, 7 30 అమరవాణి, 7—45 త్యాగరాజకృతి సమర్పణయం, 8—15 ప్రాంజలి, 8—30 పాలవెల్లి.

మ. 12—30 జె. సుబ్బలక్ష్మి : వీణ, 1—00 హైదరాబాద్‌నుండి రిలే), 3—00 తరుణ భారతి.

సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6 20 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్య సమాలోహ్, 8—55 ఢిల్లీ వలె, 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 9—45 లలిత సంగీతం : ఎస్. వి. గోవిందాచార్యులు, 10—00 జె. సుబ్బలక్ష్మి : వీణ, 10 35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మ

కాశ్మీర్‌లో సదర్-ఇ-రియాసత్ ప్రధాని హోదాలు మార్చే బిల్లు

భారత్‌పై భద్రతామండలికి పాకిస్తాన్ అధిక్షేపణ: మండలి అధ్యక్షునికి ఉత్తరం

ఎన్.డి.న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:

సదర్-ఇ-రియాసత్, కాశ్మీర్ ప్రధాని హోదాల పేర్లను మార్చడానికిగాను జమ్ము-కాశ్మీర్ శాసనసభలో ప్రవేశపెట్టబడిన బిల్లువల్ల అగౌరవం తెల్పుతూ పాకిస్తాన్ భద్రతా మండలికి ఒక ఉత్తరం వ్రాసింది.

ఈ ఉత్తరాన్ని పాకిస్తాన్ సంగళవారం నాడు మండలి అధ్యక్షునికి అందజేసింది. అని వేడు ప్రకటించబడింది. ఈ ఉత్తరాన్ని పాకిస్తాన్ రాయబారి నవాబ్‌జాదా శ్రీ హంజానీ మండలి అధ్యక్షునికి అందజేశారు.

ఈ ఉత్తరంలో ఇట్లా వుంది. "భద్రతా మండలి అంటే భారత ప్రభుత్వానికి వున్న గౌరవము, మర్యాద ఎంతటివో ఈ వర్తమానం తెలిపిస్తున్నవి. భద్రతామండలి నిర్ణయాలను, మండలి సభ్యుల విజ్ఞప్తిని భారత ప్రభుత్వం ఈవిషయంలో రాలా చేస్తున్నది.

"జమ్ము కాశ్మీర్ శాసనసభలో ప్రవేశపెట్టబడిన బిల్లు ఆరష్ట్రపు అధినేత హోదాను గవర్నరుగాను, ప్రభుత్వం అధినేత హోదాను ముఖ్యమంత్రిగాను మార్చడానికి సంకల్పించబడింది. తగాదాలోవున్న జమ్ము కాశ్మీర్ ప్రాంతానికి ప్రత్యేక ప్రతిపత్తి అంటూ లేకుండా చేయడానికి భారతప్రభుత్వం చేస్తున్న అనేక పనులలో ఇది ఒకటి. ఆ ప్రాంతాన్ని బలవంతంగా భారత్‌లో కలిపివేసుకోవడానికి జరుగుతున్న పనులలో ఇదొకటి.

భద్రతామండలిముందు ఈ సమస్య ఇంకా తర్కంలో వుండగా భారతదేశం ఇట్లా చేస్తున్నదంటే, జమ్ము కాశ్మీర్ ప్రజల అభీష్టాను సారంగా శాంతియుతమైన, గౌరవప్రదమైన పరిష్కారాన్ని సాధించేవిషయంలో సహకరించే బదులు ఆ దేశానికి ఏ మాత్రమూ లేదని విశదం అవుతున్నది."

మండలి సభ్యుల విజ్ఞప్తిని భారతదేశం తిరస్కరించడంలేదని ఈ ఉత్తరంలో పాకిస్తాన్ ఆరోపణ చేయడం చూస్తే, గడిచిన మాసంలో మండలిచర్చలో తొమ్మిదిమంది సభ్యులు చేసిన విజ్ఞప్తిగూర్చి పాకిస్తాన్ ప్రస్తావిస్తున్నట్లు స్పష్టం అవుతున్నది. అయితే ఆ విజ్ఞప్తులన్నీ, విజ్ఞప్తి భారతదేశమేగాక, మండలిలో సభ్యత్వంవున్న రష్యా, చెకోస్లోవేకియాలు గూడా తిరస్కరించాయి. జెజల్ చేసిన విజ్ఞప్తికి, ఆ మండలిలోని కమ్యూనిస్టేతర సభ్యులు ఆమోదాన్ని తెల్పినా, రష్యా, చెకోస్లోవేకియా తమ ఆమోదాన్ని తెలియజేయలేదు. ప్రతిఘటించాయి.

అంతేగాక, భారత ప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి, భారతదేశం కాశ్మీర్‌లో రాజ్యాంగ సంబంధాల విషయమై మండలికి తాము ఎటువంటి పోటీని ఇచ్చేదలేదని స్పష్టంచేసివున్నారు. ఈ వ్యవహారంలో మండలికిగాని, పాకిస్తాన్‌కుగాని ఎటువంటి సంబంధమూ లేదనిగూడా ఆయన అన్నారు విశదం చేశారు.

ఆ సందర్భంలో పాకిస్తాన్ మిత్రులైన్నవారూ శ్రీ చక్రవర్తి వైఖరిని ఖండించలేదు. ఎటువంటి షరతులు లేకుండా మండలిలో చర్చ నాయిదాపడింది. ఏదో షరతు విధించే ఏర్పాటు చేద్దామని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో చేసివున్న ప్రయత్నాలుగూడా అస్పష్టమవుతూ అయినాయి.

అబ్దుల్లా ప్రసంగాలపై జనసంఘం విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : షేక్ అబ్దుల్లా విడుదలయిన పిదప చేసిన ప్రసంగాలు జాతీయ వ్యతిరేకమైనవి, దేశద్రోహకరమైనవి, అని జనసంఘకార్యదర్శి శ్రీ దీనదయాళుఉపాధ్యాయ విన్న విలేకరులకు చెప్పారు. అబ్దుల్లాపై వెంటనే దర్యాప్తు విధించాలనికూడా సూచించారు. అవసరమయితే మళ్లీ అరెస్టు చేయుంచి, నిర్దోష కార్యకలాపాలు అంతంచేయించాలని కోరారు.

పరీక్ష పద్ధతిలో మార్పు

కొత్తపథకంపై యోచన: విద్యామంత్రి చాగ్లా వెల్లడి

శ్రీనగర్, ఏప్రిల్ 15 : పరీక్ష పద్ధతులలో మార్పు ప్రవేశపెట్టటాన్ని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎం.సి.చాగ్లా వెల్లడించారు. విద్యార్థుల ప్రతిభను పరీక్షించటానికి అంతకంటే ఉత్తమమైన విధానాన్ని రూపొందించటానికి ప్రభుత్వం యోచిస్తున్నదని యిక్కడి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వద్ద ఒక సమావేశంలో మాట్లాడుతూ విద్యామంత్రి తెలిపారు.

రష్యాలో నిరక్షరాస్యత నిర్మూలన

బెంగుళూరు, ఏప్రిల్ 15 : సోవియట్ రష్యాలో నిరక్షరాస్యత దాదాపు పూర్తిగా నిర్మూలించబడిపోయినదని యువజన వయోజన విద్యా నిపుణులు చెప్పుకడ చెప్పారు.

రష్యన్ వయోజన విద్యానిపుణులు సుబ్బరు భారతప్రభుత్వ ఆహ్వానంపై ఢిల్లీ, బొంబాయి, మహారాష్ట్రలలో పర్యటించి వచ్చినట్లు వారు. వీరు ఇంకా చెప్పారు "నేడు రష్యాలో అక్షరాస్యులు 98.5 శాతముపైనారు. వారిలో 20 శాతమంది అరగుండా విద్యావంతులవుతారు. 8—50 సంవత్సరాల మధ్య వయస్కులందరికీ నిర్బంధంగా విద్య బోధించడమనే జరుగుతున్నది."

భారత్‌లో పెట్టుబడికిగల అవకాశాలపై 6 నెల్ల 'చర్చ' ఈ నెల 13 న న్యూఢిల్లీలో ప్రారంభమైనది. ఈ చర్చలో అమెరికా వాణిజ్యసంస్థల తాలూకు ఉన్నతస్థాయి ఎగ్జిక్యూటివ్ అధికారులు 30 మందికిపైగా పాల్గొంటున్నారు. ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వీరి నుద్దేశించి ప్రసంగిస్తున్నప్పటి చిత్రం. ఆర్థికమంత్రికి ఎడమవైపున నున్న మొదటి ఇద్దరు శ్రీ జి. ఎల్. మెహతా, శ్రీ గ్యాలోవే (అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు.)

పాకిస్తాన్‌కు భారత్ నిరసన

'డాన్' దుష్ప్రచారంపై

కరాచీ, ఏప్రిల్ 16 : షేక్ అబ్దుల్లాను హత్యచేయడానికి కుట్రజరిగిందని అందులో కనీసం ఒక్క భారతమంత్రికైనా ప్రమేయం ఉన్నదని "డాన్" పత్రిక ప్రకటించినందుకు భారత్ పాకిస్తాన్‌కు నిన్న నిరసన తెలిపింది.

ఒక రాజకీయవేత్త తమ కా విషయం తెలిపినట్లు "డాన్" తెలియచేసింది.

"డాన్" వార్త బాధ్యతారహితమైనదనీ అసత్యమనీ, దుస్సాహసంతో దానిని ప్రచురించిందని భారత్ నిరసన ప్రకటలో పేర్కొన్నది.

బుధ్‌సింగ్ వ్యాఖ్య

జాతీయమహాసభ నాయకుడు సర్దార్ బుధ్‌సింగ్ నిన్న జమ్మూలో ఒకప్రకటనచేస్తూ భారత్‌లో కాశ్మీర్ విలీనీకరణ జరుగులేదనీ 1953 వరకు ఉన్నటట్టూ వచ్చిన షేక్ అబ్దుల్లా, ప్లేటు మార్చడానికి కారణమేమిటని ప్రశ్నించినట్టు, జమ్మూ వార్త.

పాక్ మహిళల కర్తవ్యం

లక్ష్మీమీనన్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : తూర్పుపాకిస్తాన్‌లో అమాయక స్త్రీలు, పిల్లలపట్ల జరుగుతున్న దారుణమయిన వైఖరికి నిరసన తెలపే నిమిత్తం ఒక విజ్ఞప్తిని పాక్ మహిళలకు సంధించవలసిందిగా దేశంలోని మహిళా సంస్థలకు విదేశ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ ఒక సూచన చేశారు.

శాంతిస్వాతంత్ర్యాల సాధనకు మహిళల అంతర్జాతీయ సంస్థ భారతీయశాఖ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి మీనన్ దక్షిణాఫ్రికాలో సాగుతున్న రిపోనా విచారణలు నిలిపాలని కోరారు. తూర్పుపాకిస్తాన్ పరిస్థితుల ఫలితంగా ఇక్కడ ఉద్రిక్తతలు సంభవించకుండా తగిన వాతావరణం సృష్టించి తోడ్పడాలని శ్రీమతి సుశీలానయ్యరు కోరారు. పాకిస్తాన్‌లో తమ భర్తలను గోల్పోయిన స్త్రీలకు సహాయం అందించాలని శ్రీమతి సౌందరంరామచంద్రన్ కోరారు.

కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం: జనవాక్యం అనవసరం

అబ్దుల్లాకు సాదిక్ ప్రత్యుత్తరం: విదేశాల జోక్యంపై హెచ్చరిక

జమ్ము, ఏప్రిల్ 16 : "కాశ్మీర్ ఇప్పుడే భారతదేశంలో అంతర్భాగం. అందువల్ల ఇక్కడ ఇకజనవాక్యం అంటూ జరపవలసిన అవసరం లేదు" అని కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ నేడు ఇచ్చట ఒక ఉత్సవంలో మాట్లాడుతూ విశదంచేశారు.

"కాశ్మీర్ ప్రజలు తమభవిష్యత్తునుగూర్చి ఖచ్చితమైన వైఖరిని అవలంబించి వున్నారు. ప్రపంచంలో ఏ శక్తిగూడా ఇక నిర్ణయాన్ని, ఆ వైఖరిని మార్చలేదు" అనిగూడా ఆయన అన్నారు.

శ్రీ అబ్దుల్లా ఈమధ్య చేస్తున్న ప్రసంగాలనుగూర్చి మాట్లాడుతూ, ప్రజలు ఆయన మాటలను ఓర్పుతో, ఒద్దికతో, సహనంతో ఆలకించారు. అట్లా అని తాను చెబుతున్నదల్లా వారు ఆమోదించారని షేక్ అబ్దుల్లా అర్థం చేసుకోడం తగదు" అని శ్రీ సాదిక్ ఈ సందర్భంలో హెచ్చరించారు.

శ్రీ సాదిక్ ఇంకా ఇట్లా అన్నారు: "దేశంలో ఎవ్వరుగాని అందులో ఒకభాగాన్ని విడదీయలేరు. అవాక్కు వారికిలేదు. పార్లమెంటుగూడా అవని చేయలేదు. అట్లా ఎవ్వరన్నా దేశంలో ఒకభాగాన్ని విడదీయడం అనేది సమస్య వచ్చిన ప్రతిసారీ ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల అభిప్రాయాలవేగాక, దేశం అంతట్లోనున్న ప్రజల అభిప్రాయాన్నిగూడా తెలుసుకొని మరీ వ్యవహరించవలసి వుంటుంది.

"కాశ్మీర్ సమస్యను గురించి కొంతమంది విదేశీమిత్రులు అనేకమైన సలహాలను ఇస్తున్నారు. ఇట్లా సలహాలివ్వటం వట్టి అర్థంలేని పనిఅని, మన వ్యవహారాలలో జోక్యం చేసుకునే అధికారం వారికిలేదని స్పష్టంగా చెప్పవలసిన సమయం ఆసన్నమైంది".

ప్రజలచేత ఈ సమస్య పరిష్కారం చేయబడాలని తానుకోరుతున్నప్పుడు ఒక్కముస్లింలే దీన్ని తేల్చాలనికాదని, రాష్ట్రంలోని ప్రజలు—ముస్లింలు, సిక్కులు, హిందువులు, ఇంకా ఇతరులు అంతా కలిసి నిర్ణయించవలసి వుంటుందని తన అర్థంఅని శ్రీ అబ్దుల్లా అన్నారు.

కాశ్మీర్ ప్రజలకు స్వయంనిర్ణయాధికారం ఇప్పుడు లేదనేం దుకు వీలులేదు. ఎన్నికల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని వెల్లడించారని భారతదేశం వాదిస్తున్నది. ఇక్కడే భారతదేశంలో మనకు లేదాస్తున్నది. కాశ్మీరీలకు ఆ హక్కు ఇంతవరకు ఇవ్వబడలేదు" అన్నారు.

బనిహాల్‌లో మాట్లాడుతూ భారతదేశంలో కాశ్మీర్‌కు మిత్రులు చాలామంది వున్నారని, వారు కాశ్మీర్ ప్రజలతోమాన్ని, కాశ్మీర్ సమస్య పరిష్కారాన్ని కోరుతున్నారని శ్రీ అబ్దుల్లా తెలియచేశారు. ఈ సమస్య పరిష్కారంకోసం తాను భారత పాకిస్తాన్ నాయకులను కలుసుకోవలసి వున్నదన్న భావాన్ని ఆయన ఇప్పటగూడా వుపయోగించారు.

ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ, ఢిల్లీకి పోయినప్పుడు తాను బంగాలూబాట్లాడ గలిగేట్లుచేయాలని కోరారు.

విదేశాలలో అబ్దుల్లా పర్యటన

డాన్ కథనం

కరాచీ, ఏప్రిల్ 16 : కాశ్మీర్ వ్యవహారంపై ఇతరదేశాల అందను సంపాదించేందుకుగాను షేక్ అబ్దుల్లా ప్రపంచంలో ముఖ్యమైన రాజ్యాలలో పర్యటించవచ్చునని డాన్ పత్రిక వ్రాసింది.

సమితికార్యాలయము, లండన్ మొదలైన ముఖ్యనగరాలను షేక్ అబ్దుల్లా ఈ సందర్భంలో సందర్శించవచ్చునని గూడా ఈ పత్రిక తెల్పుతున్నది.

కాశ్మీర్ సమస్యకు పరిష్కారం

అబ్దుల్లా అభిప్రాయం

బనిహాల్, ఏప్రిల్ 16 : కాశ్మీర్ సమస్య విషయంలో భారత పాకిస్తాన్‌లు రెండింటికీ అంగీకారయోగ్యం కాని ఏ పరిష్కారమూ చిరకాలం నిలవలేదని కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లా చెప్పారు.

నిన్న రాంబన్‌లో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ "కాశ్మీర్ సమస్యకు తుది పరిష్కారం ఏమిటో చెప్పలేను. నేను భారత నాయకులతో చర్చలకు ఢిల్లీ వెడుతున్నాను. బహుశః పాకిస్తాన్ నాయకులతో కూడా మాట్లాడగలనని అనుకుంటున్నాను" అని అబ్దుల్లా అన్నారు.

అబ్దుల్లాకు కాస్త సుస్తి

శ్రీనగర్, ఏప్రిల్ 16 : షేక్‌అబ్దుల్లాకు కొంచెం సుస్తిచేసింది. ఆయనకు కొంచెం జ్వరం వస్తున్నది. కంఠంగూడా నొప్పిగా వుంటున్నది.

శ్రీ అబ్దుల్లా సహచరులైన శ్రీయుతులు బేగ్, మహీమొహమ్మద్ అక్బర్‌లకుగూడా జ్వరం వస్తున్నది.

అందువల్ల శ్రీ అబ్దుల్లా వెరియాగ్ బక్ రోజు, అనంత్‌నాగ్‌లో ఒకరోజు చొప్పున విశ్రాంతి తీసుకుంటూ శ్రీనగర్‌కు ఏప్రిల్ 19 న చేరుకుంటారు.

జులై మొదటి పక్షంలో కామన్వెల్తు ప్రధానుల సభ

బ్రిటిష్ ప్రధాని ప్రకటన

లండన్, ఏప్రిల్ 16 :

జులైనెల మొదటిపక్షంలో కామన్‌వెల్తు ప్రధానుల సభ జరుగుతుందని బ్రిటిష్ ప్రధాని సర్ ఎలెక్ డగ్లస్ హ్యూమ్ నేడు కామన్సు సభలో ఒక ప్రకటన చేశారు.

అయితే ఖచ్చితంగా ఏ తేదీన జరుగుతుందో ఆయన చెప్పలేదు. తర్వాత చెబుతామన్నారు. ఈ సభ లండన్‌లో జరుగుతుంది.

బ్రిటన్‌లో సాధారణ ఎన్నికలు జరగవలసి వస్తే కామన్‌వెల్తు ప్రధానమంత్రులసభను ఏర్పాటు చేయాలన్న బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయాన్ని కార్మికపక్షం తాలూకు అధికారిక వర్గాలవారు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఆ కురాలుకాలంలో జరిగే ఎన్నికలలో కార్మికపక్షానికిగనుక విజయం లభించేట్లయితే వారే ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి తలపెట్టుకొని వున్నారని, ఇప్పుడు జులైలో ఈ సమావేశం జరిగితే, అప్పుడు ఆ సమావేశాన్ని తిరిగి ఏర్పాటుచేయడం కష్టం అవుతుందని ఈ వర్గాలవారు అంటున్నారు.

వచ్చే ఎన్నికలలో టోరీపార్టీ ఓడిపోగల అవకాశం వున్నదిగనుక, జులై సమావేశంలో బ్రిటిష్ ప్రాతినిధ్యం ఎటువంటి అధికారము లేనిదిగా మాత్రమే వుంటుందనిగూడా వీరు పేర్కొంటున్నారు.

జులై సమావేశానికి కామన్‌వెల్తు నాయకులు వచ్చినప్పుడు వారితో వేరువేరుగా కార్మికపక్షం నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ మంతనాలు జరపనున్నారని పరిశీలకులు భావిస్తున్నారు.

మధుర సరస్వతీ హైస్కూలు ఉదంతం

కరస్పాండెంటు అరెస్టు

మధుర, ఏప్రిల్ 16 : మధురలోని సరస్వతీ హైస్కూలు కరస్పాండెంటు, సేవకుడు అయిన శ్రీ పిచ్చయ్యపిళ్లను పోలీసులు నేడు ఇండియన్ పీనల్‌కోడు 304 (ఎ), 338, 337 సెక్షన్‌ల క్రింద అరెస్టు చేశారు.

జిల్లా మేజిస్ట్రేటు శ్రీ కోదండరామన్ ఆదేశాన్ని అనంతరం 15 రోజులు జైలు కస్టడీకి రిమాండు చేశారు.

[సరస్వతీ హైస్కూలు తాలూకు ఒక నాగం ఏప్రిల్ 4 న కూలి పని ప్రమాదాన్ని తెచ్చిపెట్టింది.]

ఎగువ కృష్ణా ప్రాజెక్టు డాం స్థల పరిశీలన

కొంబుళూరు, ఏప్రిల్ 16: ఎగువ కృష్ణా ఇరిగేషన్ ప్రాజెక్టుక్రింద నిర్మించవలసిన అల్మట్టి, నారాయణపూర్ డాం స్థలాలను కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె. ఎల్. రావు నేడు ఇక్కడి పరిశీలిస్తారు. ఈ డాంలకు మే 16 వ తేదీన కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి శంకుస్థాపన చేస్తారు. (స్వ. వి.)

చైనాలో నాల్గు పెద్ద రాష్ట్రాలలో అశాంతి

సింకియాంగ్‌లో పెకింగ్ ప్రభుత్వానికి ఉపద్రవం తెచ్చిపెట్టగల పరిస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:—

చైనాలో యూనాన్, క్వాంటుంగ్, ఫ్యూకిన్, ఝెకియాంగ్ రాష్ట్రాలలో అశాంతి ప్రబలుతున్నట్లు, సింకియాంగ్ రాష్ట్రంపెకింగ్ ప్రభుత్వానికి పెద్ద ప్రమాదంగా సిద్ధంఅవుతున్నట్లు ఇక్కడికి చేరుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

సింకియాంగ్‌లో ఎక్కడో మారుమూల ప్రాంతాలలో కమ్యూనిస్టు వ్యతిరేకుల నిర్బంధించివుంచిన నిర్బంధ కార్మికశిబిరాలన్నీ, పెకింగ్ ప్రభుత్వానికి ఘోరప్రమాదాన్ని తెచ్చిపెట్టే ఖరిష్మా మైన కేంద్రాలుగా తయారైనట్లు "టాప్—సీక్రెట్" అనే సింకియాంగ్ పత్రికను ఉటంకిస్తూ పశ్చిమజర్మనీ వార్తా సంస్థ ఒకటి కొన్నివార్తలను ప్రచారంలోకి తెచ్చింది.

సింకియాంగ్‌లో పరిస్థితి సంతృప్తికరంగా వున్నదంటే, ఆరాష్ట్రం తాలూకు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వాంగ్—షి—యూన్ ఇటీవలనే చైనాలోని ఇతర ప్రాంతాలకన్నా, సింకియాంగ్‌లో పరిస్థితి అత్యంతతీవ్రంగా వున్నట్లు అంగీకరించవలసివచ్చినంత తీవ్రంగా వుంది.



భారతలో వర్జిండ్ దాయబారిగా నియమితులైన శ్రీ విలియంవార్నాక్ నేడు 14 వ రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్‌కు తమ అధికారపత్రాలను సమర్పించారు.

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు

తేది 2 ఏప్రిల్ 1964

నోటిఫికేషన్

ఇందుమూలన యావన్మందికి తెలియజేయునది యేమనగా, ప్రభుత్వ కలప డిపోలో యీ క్రింద వివరించిన రకములు, పరిమాణముల కలపను, బహిరంగవేలములో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు, వారిచేగాని, లేక వారి అధికారము పొందిన యితర అధికారిచే గాని, విక్రయింపబడును.

డిపో వుండే స్థలము	వేలము తేదీ, కాలము	వేలమునకు లభించే పరిమాణము
కూర్గు టింబరు డిపో, హున్సూరు	27 సోమవారం,	1. బిటి Rd ... 8,000 ఘ. అ॥
		2. టేకు Rd ... 20,000 ,,
—do—	28 మంగళవారం	3. హల్దూ Rd 15,000 ,,
		4. స్పైజస్ ... 10,000 ,,
		5. ఇతర రకములు 15,000 ,,
—do—	29 బుధవారం	6. నంది Rd ... 15,000 ,,
		7. మాతి Rd ... 20,000 ,,
2. మతిగోడ్ సెంట్రల్ టింబర్ డిపో, తితిమాతి	గురువారం 30-4-64	మొదటి 20,000 ఘ. అ॥ ల హల్దూ, నంది, మాతి, జి. ఉడ్, స్పైసిస్, మరియు టేకు స్థంభములు.
3. కొలంగేర్ సెంట్రల్ టింబర్‌డిపో, కల్‌హల్లా	శుక్రవారం 1-5-64	మొదటి 20,000 ఘ. అ॥ ల హల్దూ, నంది, మాతి, జి. ఉడ్, మరియు టేకు స్థంభములు.

అమ్మకము ప్రతిదినము ఉదయము 10 గంటలకు ప్రారంభ మగును.

గమనిక :— బిటి షిప్‌మెంటులకు 27-4-1964 ఉదయము 10 గంటలకు విక్రయింపబడును.

గమనిక :—

1. స్పైస్ పరిమాణములు యింతమించుగా వుండును.
2. అమ్మకము షరతులు, నిబంధనలు యథాప్రకారమే వుండును. పూర్తి వివరములు గల నోటిఫికేషన్ కాపీ కావలసినవారు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గుడివిజన్, హున్సూరువారికి దరఖాస్తు చేసి, ఆఫీసు దినములలో, ఆఫీసువేళలో పొందవచ్చును.
3. డిపార్టర్ల కలప మరల విక్రయింపబడును.
4. డిపార్టర్లు మరల వేలములో పాల్గొనుటకు అనుమతింపబడరు.
5. మొదటి దఫావేలములో పాల్గొనేవారు, తాము నివసిస్తున్న లేక తమకు ఆస్తి గల ప్రాంతముపై అధికారముగల తహశీల్‌దారు, గ్రామ పంచాయితీ చైర్మన్, తాలూకా బోర్డు ప్రెసిడెంటు, మునిసిపల్ చైర్మన్‌ద్వారా పొందిన అయిడెంటిఫికేషన్ సర్టిఫికేటును వేలము జరుపు అధికారి లేక వారి అధికారము పొందిన అధికారిముందు దాఖలుపర్చి, వేలములో పాల్గొనవలెను.
6. వేలము అమ్మకము జరుపు ఆఫీసరుచేత వేలంపాట ఆమోదింపబడగానే, పాట మొత్తములో (1/4) నాలుగవవంతును ఆతని డిపాజిట్టుతో సహా చేరి చెల్లించవలెను. మిగిలిన (3/4) మూడుభాగముల వంతును, వేలము ముగింపిన 4 క్యాలెండరు నెలలు లేక సామగ్రి తీసికొని పోవులోపల యేదిముందుగా వుంటే దానిలోపల మైసూరు అధికారప్రాంతములోగల ప్రభుత్వ ఖజానాలోనాని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బ్యాంకు ఆఫ్ మైసూరు నందు గాని చెల్లించి పొందిన రసీదు చలానాను డివిజనల్‌ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు లేక అసిస్టెంటు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సిటిడి హున్సూరు వారికి చేరునట్లు పంపవలెను.
7. ఇతరులు తరఫున వేలములో పాల్గొను ఏజెంట్లు అమ్మక నిర్వహణాధికారి వద్ద లీగల్ పవర్ ఆఫ్ అటర్నీకి దాఖలు చేయవలయును.

(సం) డి. జి. వెన్ లి,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసు.

కూపర్స్ డీసెల్ ఇంజన్‌ల పలువిధోప యోగములు

కూపర్స్ డీసెల్ ఇంజన్‌లు, పంపింగ్ పనులకు ఉపయోగించేవన్నీ, అదేసదుపాయంతో దిగువపనులకు వాటిని ఉపయోగించుకోవచ్చును. పిండి మరలకు, నూనె గానుగలకు, కలప కోతకు లేదా తదితర పనులకు, పొలములందు చాలా ఉపయుక్తం.

ఇతర సుగుణములు :

- దృఢమైనవి మరియు ఖర్చు తక్కువ.
- లైట్ డీసెల్ ఆయిల్ వ్యయం తక్కువ.
- నడుపుట చాలా సులభం.
- సమృద్ధిగా విడిభాగములు లభించును.
- "కూపర్—ఆమోదిత" సర్వీస్ పంపిణీ దారుల ద్వారా తక్షణం లభించును.
- సీటి సరఫరాయేగాక ఇతర పలువిధోపయోగములు.
- ఒక సంవత్సరం గ్యారంటీ.

కూపర్స్ సి.ఆర్. 8. సిఆర్. 14, సిఆర్ 19, సిఆర్ 28 మరియు సిఆర్ 40 ఇంజన్‌లు 8 నుంచి 40 ఎచ్‌పి. వరకు సర్వ సిద్ధంగా లభించుచున్నవి.

కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్
పనవేల్ రోడ్, ఎస్. రైల్వే, మహారాష్ట్ర

ఆథరైజ్డ్ డీలరు : మెసర్స్ హింద్ ఆటో ఇంజనీరింగ్ కంపెనీ, అప్పర్ సిలోరోడ్, పి. బి. బాక్సు నెం. 83, సికిందరాబాదు.

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ నిజచైత్ర శుద్ధ సప్తమి 1964 సం॥ ఏప్రిల్ 18 శనివారం శ॥ సప్తమి రా॥ 10 26; ఆర్ద్రా ఉ॥ 6-26; పునర్వసు తె॥ 5-23; వర్జం సా॥ 5-54 ల 7-26 తు॥ అష్టమి ఏప్రిల్ 19 ఆదివారం ఆ॥ అష్టమి రా॥ 8-59; పుష్యమి తె॥ 4-49; వర్జ్యం వ॥ 1-11 ల 2-45 తు॥

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మవథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ నిజచైత్ర శుద్ధ సప్తమి
శనివారం

దర్యాప్తు సంఘం

దేశంలో గుత్త వ్యాపార పద్ధతు లెలా ఉన్నదీ, ఎంత మంది చేతుల్లో ఆర్థికశక్తి ఏవిధంగా కేంద్రీకృతమైనదీ దర్యాప్తు చేయడానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తి దాస్ గుప్తా అధ్యక్షులుగా ఆరుగురు సభ్యులు గల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియమించింది. రాజ్యాంగంలో ప్రభుత్వవిధానానికి సంబంధించిన ఆదేశ సూత్రాల ప్రకారం రానున్న సతవత్సరాలలో ఆర్థికాభివృద్ధి సవ్యంగా కొనసాగేందుకు ఈ కమీషన్‌ను నియమిస్తున్నట్లు వివరించింది. తమ ఉద్దేశ్యాలను గురించి ప్రభుత్వం ఏం చెప్పినా, భువనేశ్వర్ సుహానభకుముందు, ఆ తరువాత కాంగ్రెస్‌లో వామ వర్గాలని చెప్పబడేవారు ఇంకా సొంతం పెలుగుచూడని మహాలనోబిస్‌సంఘం నివేదికాంశాలు ఆధారంగా లేవదీసిన గోలకు ప్రభుత్వం తట్టుకోలేకపోతున్నదని, ఈ ఒత్తిడిమూలంగానే ఇది సమయం గాదని ఎరిగి కూడా ఇటువంటి కమీషన్‌ను నియమిస్తున్నదని అందరికీ తెలుసు.

మిగతా దేశాలలో మాదిరే మనదేశంలోకూడా కొందరు ధనికులు లేకపోలేదు; దేశంలో కొన్ని పరిశ్రమలు, బ్యాంకులు మొదలగు వాటిపై వారిలో కొందరికి ఆధిపత్యం ఉన్నమాట కూడా నిజమే; అంతమాత్రం చేతనే దేశసంపదయావత్తూ ఆ కొద్దిమంది చేతుల్లోనే ఉన్నదని, పరిశ్రమలన్నీ వారివేనని అనుకోవడం చాలా దారపాటు. ఇప్పుడు ఏవో కొన్ని బ్యాంకులు పరిశ్రమలపై కొందరు ఆధిపత్యం సంపాదించగలిగారంటే చిరకాలంగా దేశాభివృద్ధికృషిలో భాగస్వాములుగా ఉంటూ, దేశాన్ని సంపన్నం చేస్తూ తాము సంపన్నులై ఈ స్థితికి రాగలిగారేకాని మరోవిధంగా కాదు; ఈనాటికీ వీరు తమ అధీనంలో వున్న సంస్థలను, తమ చేతుల్లోచేరిన సంపదను దేశాభివృద్ధికి వినియోగిస్తూ ప్రైవేటు రంగానికి ఆయువుపట్టులుగా ఉన్నసంగతి మరువకూడదు. రెండవ దనితిమించి వారివద్ద సంపద సమీకృతంగాకుండా వారించివేసేందుకు మరణ సుంకాలు, సంపద పన్ను వగైరా బహురకాల ఉపాయాలు ప్రభుత్వం కనిపెట్టనే పెట్టింది; వ్యాపార సంస్థలపై, బ్యాంకులపై గుత్తాధిపత్యం ఏర్పడకుండా నిరోధించేందుకు చట్టాలను సవరించి తగిన కట్టుదిట్టాలు చేయడం కూడా జరిగింది. అటువంటప్పుడు ఇంకా ఈ కమీషన్‌ను వేయవలసిన అవసరం మేమున్నదో అర్థం కాదు.

బ్రిటన్ అమెరికాలలో ఈ మాదిరి కమీషన్‌లను ఏర్పాటు చేశారు గనుక ఇక్కడ మనం కూడా ఏర్పాటు చేయాలన్నదే ఉద్దేశ్యమైనట్లున్నది. బ్రిటన్ అమెరికాలు పారిశ్రామికంగా ఎంత అభివృద్ధి అయిన తరువాత, అక్కడ పెట్టుబడిదారీ వ్యవస్థ గుత్తస్వామ్యం ఏర్పాయికి వచ్చినతరువాత ఈ కమీషన్లు ఏర్పాటైనాయో గుర్తించాలి; గుత్తస్వామ్యమనే పదానికి నిర్వచనమేమిటో ముందు తేలాలి. ఇప్పుడు మన దేశం ఉన్న పరిస్థితిలో లక్షరూపాయలున్నవారు కోటీశ్వరుడుగాను, రెండుమూడు పరిశ్రమలపై యాజమాన్యం ఉండటం పెద్ద గుత్తస్వామ్యంగానూ కనిపించవచ్చు. ఈ దృష్టితో నిర్వచనాలు చేయడం జరిగితే అంతకన్నా ఘోరం మరొకటి ఉండదు. అలాకాక ఇలాంటి కమీషన్ ఏర్పడిఉన్న దేశాలలో అనుసరించిన పద్ధతుల ప్రకారం అర్థనిర్వచనదర్యాప్తు పాగిస్తే అయితే 'సంపద కేంద్రీకరణ' గుత్తస్వామ్యం గురించిన అభిప్రాయాలు అతిశయోక్తులనీ, పట్టరీత్యా ఏ చర్యా తీసుకోవలసిన అవసరం ఉండదనీ నిరూపణ కావచ్చు.

దేశసంపదను గుప్పెటలో పెట్టుకుని ఆర్థికంగా ప్రజలను పీడిస్తున్నారంటూ కొన్నివర్గాల వారిపై దర్యాప్తుకు ప్రభుత్వం ఈ కమీషన్‌ను వేయడం ఒకందుకు మంచిదేగాని, నైతికంగా దేశాన్ని దిగజార్చి, రాజకీయ వాతావరణాన్ని, పరిపాలనాయంత్రాంగాన్ని కలుషితం చేసివేసే 'అవినీతి'పరుల విషయం దర్యాప్తు చేయించడం ఇంతకన్నా చాలా అవసరం. ఇప్పుడు సంతానం సంఘం అవినీతి నిర్మూలనకు ఏవో కొన్ని సిఫార్సులు చేసిందికాని వీటిని ఎంతవరకు అమలు జరపగలరో, అవినీతి ఏమాత్రం నిర్మూలనమవుతుందో చెప్పలేం. అవినీతికి ఆశ్రయమైన ప్రభుత్వ యంత్రాంగంద్వారా మాత్రమే సాధించగలిగే పనికాదు. గుత్తస్వామ్య నిరోధానికి చట్టరీత్యా ఒక సంస్థను ఏర్పాటుచేయాలనుకుంటున్నట్లే, ప్రభుత్వ ఉద్యోగులలోనేగాక, రాజకీయాది వివిధరంగాలలోకూడా అవినీతిని నిర్మూలించడానికి ఒక సాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలి. 'పర్మిట్ పాలన, లైసెన్సురాజ్యం' అను చెడుపేరు పోయి ఇటు పరిపాలన, అటు ప్రజాజీవితం నిష్కళంకమవడానికి ఇంతకన్నా మార్గం లేదు.

జనీవా సభలో అమెరికా సూచన

జనీవా, ఏప్రిల్ 16: ఇక్కడ జరుగుతున్న నిరాయుధీకరణ సమావేశంలో అమెరికా వేడు, అణ్వస్త్ర ప్రయోగ వాహకాల వస్తువులను స్వాధీనపరచేయాలని ఒక ప్రతిపాదన చేసింది.

తాము ఈ ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించగలమని రష్యా ప్రతినిధి శ్రీ వారకిన్ అన్నారు. అయితే తాను దీనిసిగూర్చి వివిధ దానిబట్టి ఇందులో కొత్తఏమి వున్నట్టు కన్పించడం లేదన్నారు.

పైలెంట్ విమానానికి రాబందు దెబ్బ

కలకత్తా, ఏప్రిల్ 16: కలకత్తా నుంచి మద్రాసుకు వస్తున్న పైలెంట్ విమానం రెక్కమీద రాబందు కొట్టినందువల్ల ఆ విమానం దుర్గాపూర్ విమానాశ్రయంనుంచి బయలుదేరిన 45 నిమిషాలలో తిరిగి అదే విమానాశ్రయానికి వచ్చివేసింది.

అతర్వాత ఇంకోవిమానం ప్రయాణికులను ఎక్కించుకొని మద్రాసు బయలుదేరింది.

ప్రభుత్వ శాసనాలు:

ధాన్యంవ్యాపారం

దేశములోని పేరాని రైసు మిల్లులు జారీయం చేయటానికి ప్రభుత్వము చేస్తున్న కృషిలో కొత్తగా అమలుపరచబడుతున్న శాసనాలలో ముఖ్యమైనది, కీలకమైనది '1964, ఫుడ్ గ్రెయిన్ మిలర్సు లైసెన్సింగ ఆర్డర్". దీనిని 1964 జనవరి 25 గెజెటులో ప్రకటించారు.

సోషలిజం పేరుతో వృత్తులను తొలగించి పద్ధతులను మార్చిన లందరినీ ఒకే తరగతి పేదవారుగా రూపొందించటం ప్రభుత్వ ఆశయముగా భావించాల్సివస్తుంది. ఎందుచేత అంటే ఒకప్రక్క దంపుడుబియ్యంతయారుచేసి అమ్మేవారికి బస్తాకు 4 నుండి రు 5 ల వరకు రిబేటు ఇస్తూ, మామూలు మిల్లు బియ్యాన్ని కంటే ధర ఎక్కువకు అమ్మిస్తున్నారు. నేడు దంపుడు బియ్యము పేరుతో సహకార సంఘాలు, ప్రముఖ వ్యాపారులుఅమ్ముతున్నది. మిల్లు బియ్యమేనన్న విషయం అధికారులకు తెలియనిదికాదు. మిల్లుబియ్యంకంటే అసలు దంపుడు బియ్యంలో ఎక్కువ విటమిన్లున్నంటే ఉండవచ్చుగాని, అందుకాను బస్తాకు 4 నుండి రు 5లు అధనంగా ఇవ్వమనడం, ఇచ్చి కొనడము ఆత్మవంచన కాదా? ఇదేరకంగా ఇద్దరు పేరులో ఎంతో గుడ్డ 10, 20 నెంబరు మిల్లు నూలు చేతయారై అమ్ముడవుతున్నది

శ్రీ పిడుగు రామలింగయ్య

అందుకు నిదర్శనాలు కూడా ఉన్నాయి. అంబరుచర్కా పేరుతో ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నారు. పిటవలన ఎందరు లాభం పొందగలిగారు? అలాగే మందులు టేబిల్‌పైన ఉన్న మందుసీసాలో తేడాపొయినా ఎక్కువ ధరకు తక్కువ రకానికి అమ్మటం నేడు సామాన్యమైన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఇంజక్షన్లకు వాడబడే డిస్టిల్డ్ నీటిరు విషయములో మోసాలు జరగటమే గాక, దీనివల్ల కొత్త రోగాలుకూడా వస్తున్నాయని ప్రముఖ వైద్యులే అంగీకరిస్తున్నారు. మనదేశములో అమ్మే తలనొప్పి మందు (బిళ్లలు)లో 'ఫెనాసెటిన్' నిరిమిగా ఉత్పత్తి దారులు ఉపయోగిస్తున్నారు. ఈ 'ఫెనాసెటిన్' గుండె నడకను తగ్గిస్తున్నదని దీనిని వాడరాదని బ్రిటిష్ ఫార్మకోపియాలో నిషేధించారు. అయినా మనదేశంలో మాత్రం గొప్పగా వాడటం జరిగిపోతున్నది. ప్రజలకు ఏదో మంచి చేయాలన్న లక్ష్యంతో ఏదైనా ప్రారంభించటం జరిగినా అది చివరకు అవకాశవాదులకు అద్భుతమైన వాణిజ్య రంగంగా మనదేశములో తయారైపోతున్నది.

పారిశ్రామిక యుగములో జీవించే మనం చిన్న పరిశ్రమలయొక్క విశిష్టతను కూడా గుర్తించాలి. అవిధంగానే వ్యాపార రంగంలో చిన్నవర్తకుల విషయంకూడా. ఏ సరుకు ఎంత పెద్ద స్థాయిలో తయారైనా, అవస్తువు వినియోగదారుకు చిల్లర వర్తకుని ద్వారానే లభిస్తుంది. ఇది సత్యం, అయినా మన స్వదేశీ ప్రభుత్వం ఈ చిల్లర వర్తకులను వాణిజ్యరంగంనుండి నిర్మూలించేందుకుపూనుకోవటం అర్థరహితంగా ఉంది.

ఇందుకు కారణాలేమిటి?

ప్రభుత్వం ప్రైవేటు రంగంలో గల నూలు, బట్ట, కెమికల్స్, సైకిల్సు, మోటారు కార్లు, సిమెంటు, చక్కెర మొదలైన పెద్ద పరిశ్రమలను, ఆ పారిశ్రామికదారులను కంట్రోలు చేయలేక, అన్నిటిలోను బలహీనమైన ఆహారధాన్యాల వర్తకులపై తమ అధికార ప్రభావం చూపుతున్నారు.

ఆహారధాన్యం ఉత్పత్తిచేసే రాష్ట్రాల వారికి, ఆహారధాన్యాలలోను, ఆహార పంటల ఎగుమతులలోను పాల్గొనే వర్తకుల విషయములో ఎన్నడూ అన్యాయం జరుగుతూనే ఉన్నది. పీరంతా దిగుమతి చేసుకునే ఇతర రాష్ట్రాల వర్తకుల దురన్యాయాలకు తలవొగ్గవలసి రావటం మామూలైపోయినది. ఈ పరిస్థితి వాగెన్ల సప్లయి, లెవీ సేకరణ వగైరా విధానాలపై ఆధారపడి ఉంటుంది.

ఆంధ్రరాష్ట్రములో సుమారు 40 లక్షల టన్నుల బియ్యం తయారవుతున్నది. దీని విలువ బస్తా రు. 40 ల (74 కిలోలు) వందన రు. 225 కోట్లు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వము సమకూరు లాభాలిలా ఉన్నాయి.

పర్చేసింగ్ టాక్సు	4 కోట్లు రూ
సేల్సు టాక్సు	2 కోట్లు రూ
టర్నోవరు టాక్సు	1 కోటి రూ
సెంట్రల్ టాక్సు	2 కోట్లు రూ
పెనాల్టీలు, టర్నోవరులో అదనంగా అధికారులు వేర్పరి, జరిమానాలు	1 కోటి రూ
	10 మొత్తం కోట్లు

వరకు వస్తున్నాయి. ఈ తయారయ్యే బియ్యంలో సగభాగం రు 112 కోట్ల రూపాయలు విలువగల సరుకు బయటి రాష్ట్రాలకు ఎగుమతి కాబడుతున్నాయి. మిగిలిన సగభాగం మన రాష్ట్రంలోనే వినియోగ పడుతున్నాయి. ఈ సరుకు అమ్మకంలో 5 లక్షల నుండి వ్యాపారులు తమ స్వంత పెట్టుబడితో గాని, ఇతరుల వద్ద తెచ్చిన బంగారాలతో గాని వ్యాపారం చేస్తున్నారు.

ఇప్పుడు ఈ వ్యాపారం ప్రభుత్వము నిర్వహించేందుకు పూనుకోవటము సాధ్యపడుతుందా ? మన రాష్ట్రంలోని నాగార్జున సాగరు ప్రాజెక్టును కట్టలేని స్థితిలో ఉన్న ప్రభుత్వం 100 కోట్లు పెట్టుబడితో ఈ వ్యాపారాన్ని నిర్వహించగలదా ? లేక నిర్వహించగలమనే ధీమాతో ఈ వర్తకుల జీవనోపాధిపై తీయాంని తల పెట్టలదో ? ఏమిటో అది అర్థంకావటంలేదు.

సోషలిజం నివారం : 5 టన్నుల పువ్వుల నుండి 5 టన్నుల సుగంధ ద్రవ్యము (ఎస్సెన్సు) తీయ వచ్చునని శాస్త్రవేత్తల అంచనా, కాని సోషలిజం సూత్రాలు వల్లిస్తే భూమితో బలము, నీటి సప్లైలు, ఎరువులు, ఎండ వాన, అదృష్టము ఇవి అన్నీ కలిసి రాకపోతే 17వ రాజ్యాంగ సవరణ సూత్రము అమలు జరిపి సాంద్ర సహకార సూత్రము, సోషలిజములోని నివారాల మహిమతో పంటలు పండుతాయా ? మంత్రాలలో చింతకాయలు రాలటం గాని, మాటలతో కోటలు దాటడంగాని సాధ్య పడటం కాని జరిగేది కాదు. ఒక్కసారే ప్రజల ఆలవాట్లను, అభిరుచులను కలం పోటుతో మార్చివేసే బలవంతపు, నిర్బంధపు విధానాల ద్వారా మన దేశంలో సోషలిజం అమలు చేయలేము. అయినా ప్రభుత్వం పూనుకోవడమే వింత ?

ఈ సంవత్సరం మన దేశములోని సుమారు 2000 కళాశాలలో 13 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం వీరిలో ఎంత మందికి ఉద్యోగావిద్యగలిగే స్థితిలో ఉన్నారు ? పూర్వం విద్యార్జన ఉద్యోగంగా ఉండేది. నేడది నిరుద్యోగుల సంఖ్య పెంచేందుకు ఉపయోగపడుతున్నది. నేటి మన విద్యా విధానంలో ఇతర దేశాల విద్యా పద్ధతులోని మంచిని వదిలి, చెడును మాత్రమే చేర్చటం జరిగిన దనటం సాహసం కాదనుకుంటాను. జర్మనీలో జమ్మాషీ యంలో ప్రవిద్యార్థికి వృత్తివిద్యవిధిగా చెపుతారు. అది పూర్తిచేసుకుని కళాశాలవదిలిన విద్యార్థి ధైర్యంగా లోకంలోకి అడుగువేసి ముందుకు పోతాడు. మన కళాశాలల్లో శాస్త్రాభ్యాసం పేరుకు డిగ్రీ చదువుగా ఉన్నా, విద్యార్థులకు నిజమైన శాస్త్రము, అవసరమైన జ్ఞానము ఇవ్వలేక పోతున్నారు. పూర్వం బ్రిటిష్ పాలనలో చదువులను తూర్చార బట్టిన వారే నేడు మనకు మంత్రులు గవర్నర్లుగా ఉన్నా విధానాలు ఇంకా మారలేదు. పాటశాలలో కాలవు, చేతి నమలనే విభాగాలన్నా యిని ఆ టీచర్లను పోషించటానికి ఉపయోగ పడుతున్నాయి.

స్వర్ణ నియంత్రణ పేరుతో స్వర్ణకారుల జీవనోపాధికి దెబ్బ గొట్టింది ప్రభుత్వం. ఇప్పుడు ఆహార ధాన్యాల వ్యాపారం హస్తగతం చేసుకుని మరికొన్ని కోట్ల మంది జీవనోపాధికి ప్రమాదం తెచ్చేందుకు సంకల్పించుకో బోతోంది. మన దేశంలో 60 నుండి 70 శాతం వ్యవసాయముపై ప్రజలున్నప్పుడు ఆహారము విక్రయించే వర్తకులు 1 నుండి 2 శాతం అనగా ఒకటి నుండి రెండు కోట్ల మంది ఉండడం అక్షేపణ అవుతుందా ? అలా ఆక్షేపణ అనుకున్నా రైసు మిల్లులు జాతీయం చేయటానికి ఇది సరైన సమయమా ?

ప్రభుత్వం వ్యాపారములో ప్రవేశిస్తే, అది నష్ట వర్తక ప్రయత్నమే అయి నష్టమే మిగులుతుంది. జాతీయం కాబడ్డ రోడు రవాణా సంస్థ నిర్వహణే ఇందుకు నిదర్శనం సహకార రంగంలో కూడా ప్రభుత్వము తప్పుటడుగు వేసింది. అనేక స. కా. సం, దీనాలు తీసి ప్రజలను నష్టానికి గురి చేశాయి. సహకార సంఘాలు నిర్వహించే ప్రముఖులే ఆ సంఘాలు దివాలా తీసిన తరువాత ఆయా ఏజన్సీలను తమ పేరుకు హరుచుకున్నారు. అందుకోసమే వీటిని నాశనం చేశారు కూడా.

ఆహార ధాన్యాలలో విపరీతమైన హెచ్చుతగ్గులు వస్తున్నాయి. ధరలు ఒక్కొక్కసారి రెండు రెట్లు అంతకు మించిన పరిస్థితులు వస్తే ఉన్నాయి. ఈ మార్పులు, బియ్యం, గోధుమలు నుమూ సిగిసిన మినుము, సెనగ, కంది, పెసర, జనుముమంటి ధాన్యాలలో ఎక్కువ కన్పిస్తుంది. వీటికి కారణం రైల్వే రవాణా సౌకర్యాలు సరిగా కల్పించగా ప్రభుత్వము సరోర్షంగా ధరల మార్పులకు కారణమవుతున్నది. వాగెను సప్లయి పెరిగినప్పుడు ఈ ధరలు పడిపోవటం కూడా సంబవించుతున్నది. దీని వలన నష్టం వర్తకుని కంటే రైతుకే ఎక్కువ జరుగుతుంది. ధర నిర్ణయం, రవాణా సౌగర్యాలు, అన్ని ప్రాంతాలలోనూ, సమానగా కల్పించినట్లయితే, రైతులు— వర్తకులు నష్టపడేందుకు అవకాశం లేదు.

ప్రస్తుత రైసెన్సింగు విధానం. సోషలిజం పేరుగల విషమదే చెప్పాలి— సన్నలు చెల్లించని వారిపై చర్యకు 1963 అమ్మకపు సన్నల సవరణ బిల్లులో అనేక అధికారాలు అధికారులకు కల్పించబడ్డాయి, ఇంకా 1963లో ధరల నిర్ణయ చట్టం ఉన్నది. అయినా నెల రోజుల వ్యవధిలో కొత్త చట్టం తేలేం జరిగింది. వర్తకులు ధరలు పెంచడం ఈ చట్టం తయారవటానికి కారణ మంటుంది ప్రభుత్వం.

డిసెంబరు 19న ప్రభుత్వం "ఇబి" విధానం ప్రకటించింది. అంటే ధాన్యం మార్కెటులోకి వచ్చిన నెల రోజుల పిమ్మట ఈ ప్రకటన జరిగింది. దక్షిణాది రాష్ట్రాలలో ముఖ్యంగా మద్రాసు రాష్ట్రంలో పంటలు దెబ్బతిన్న కారణంగా, ఆంధ్రలోని బియ్యం ఇతర రాష్ట్రాలకు ముఖ్యంగా కేరళకు విరివిగా ఎగుమతి అయ్యాయి. ఈ పరిస్థితిలో ప్రభుత్వం 40 శాతం మాకు, 60 శాతం మీకు అని అనటం కంటే తమకు కావలసినంత సరుకు తీసుకుని ఉంటే మిల్లర్లు ఆ పరిస్థితికి తగినట్లు వ్యాపారము చేయుటమో, విరమించటమో చేసేవారు. కాని 60 శాతం మీ ఇష్టం వచ్చినట్లు బయట రాష్ట్రాలకు అమ్మకోవచ్చునని అనటం వల్లనే మిల్లర్లు అధిక ధరలకు ధాన్యాన్ని కొనటం జరిగింది. దీనికి ముందు ప్రభుత్వం రైతుల నుండి "ఇబి" సేకరిస్తామని ప్రకటించి ఆ తర్వాత ఆ విధానం విరమించవలసిన అవసర మేమిటి ? మిల్లరు బస్తాకు రు 8ల నష్టం భర్తీ చేసుకునేందుకు కొంత ఎక్కువ ధరనే చెల్లించటం జరిగినా, ప్రభుత్వం సహకారముతో ఎగుమతులను చేయలేక పోయింది. ఉదాహరణకు : బందరులో జనవరి నుండి నేటి వరకు అనగా రెండు మాసాలు దాటినా ప్రభుత్వం సేకరించిన వరుకులు 175 వాగెన్లు మాత్రమే ఎగుమతి చేసుకోగలిగింది. మిలో 100 వాగెన్లు సరుకు సిద్ధం చేయబడి ఉంది. ప్రైవేటు ఎగుమతులకు ఈ 2 మాసాలుగా ఎలాంటి పర్మిట్లు ఇవ్వక పోవటంచే ఎగుమతి జరగక మైసూరు, కేరళ రాష్ట్రాలలో బియ్యం నిలవలు తగ్గి పోవటం, ధరలు పెరగటం జరిగింది. దీనికి కారకు లెవరు ? ఏ మాత్రం ఆలోచించి చూచినా బాధ్యత ఎవరిదో బోధపడుతుంది. ఇప్పటికైనా ధరలు అదుపు చేయాలని ప్రభుత్వం ఆశించినట్లయితే, లెవీ చెల్లించిన వారికి ప్రైవేటు ఎగుమతులకు పర్మిట్లు వెంటనే ఇచ్చి ఎగుమతికి అవకాశం కల్గించుతే ధరలు తగ్గే అవకాశం ఉండవచ్చు.

1962—63లో ప్రభుత్వ సేకరణ వల్ల ధరలు నిలకడగా ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించి తృప్తి పడుతుండటం చూస్తే ఆశ్చర్యం కల్గిస్తుంది. దేశ కాలమాన పరిస్థితులకు తగిన విధానాలను రూపొందించి ఆ ప్రకారం అమలు పరచటం ప్రభుత్వ కర్తవ్యం. ఇందుకు ఇకనైనా ప్రభుత్వం పూనుకొనటం ఎంతైనా అవసరం.

హైదరాబాద్-భీమవరం బస్సు సర్వీసు

హైదరాబాద్, ఏప్రిల్ 16: ప్రస్తుతము నడుస్తున్న హైదరాబాద్-భీమవరం బస్సు సర్వీసును ఏప్రిల్ 20 నుండి రాత్రి సేవ సర్వీసుగా మారుస్తున్నారు. ఈ బస్సు హైదరాబాద్‌లో రాత్రి 8 గంటలకు బయలు దేరి ఉదయం 7-15 లకు భీమవరం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో భీమవరంలో రాత్రి 8 గంటలకు బయలు దేరి ఉదయం 7-15 లకు హైదరాబాద్ చేరుతుంది.

రివెన్యూ అధికారుల తప్పుడు పంటల లెక్కలకు నిరసన

ఉరవకొండ శాసనసభ్యుడు శ్రీ జి. సి. వెంకన్న నిరాహారదీక్ష

ఉరవకొండ, ఏప్రిల్ 17:- రివెన్యూ అధికారుల తప్పులు సరిదిద్దాలని కోరుతూ శాసనసభ్యులు శ్రీ జి. సి. వెంకన్నగారు గత నాలుగురోజులుగా ఇక్కడ నిరాహారదీక్ష. మౌనవ్రతం ప్రారంభించారు. మొదటి రెండురోజుల్లో ఆయనకు అయిదు పౌనులు తగ్గింది. తాలూకా ఆఫీసు ఎదుట ఈ దీక్ష సాగుతున్నది.

అనంతపురంజిల్లా ఉరవకొండ తాలూకాలోని పరిస్థితిని గురించి రివెన్యూ అధికారులు మాసివారీ, కటువాణి లెక్కలను వారివారికి భిన్నంగా ఎక్కువ వండిపెట్టి గారడీ. ఈ విషయం వెంటనే అజ్మాయిషీ చేయించి, తగు చర్య తీసుకొనవలసినదిగా స్థానిక శాసనసభ్యులైన శ్రీ వెంకన్నగారు స్పీకరు ద్వారాను, వారిసమక్షంలోను రివెన్యూమంత్రికి తెలియజేశారు. దీనిమీద ఇంతవరకు ఎలాంటి చర్య ఎవ్వరు తీసుకోలేదు. దీనికి నిరసనగా తాను దీక్ష పూనగలనని శ్రీ వెంకన్నగారు అసెంబ్లీలో చెప్పినప్రకారం 13వ తేదీనుంచి నిరసనదీక్ష ప్రారంభించారు.

ఈ నిరాహారదీక్ష తాలూకా మొత్తంమీద రైతాంగాన్ని కలవరపరుస్తూవుంది. పెక్కుమంది తండోపతండాలుగా వచ్చి శ్రీ వెంకన్నగారిని పరామర్శించి వెళ్ళారు. స్థానిక గవర్నమెంటు డాక్టరు జుమారి దాక్షాయణిదేవి వీరి ఆరోగ్యస్థితిని శ్రద్ధగా గమనిస్తున్నారు.

కుష్ఠువ్యాధి నివారణ

రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: బాధపడే ప్రజల పట్ల వైద్యులు, వారి సిబ్బందికి తగు పోలిమిలో సానుభూతితో వ్యవహరించాలని రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ నేడు హింద్ కుష్ఠునివారణ సంఘం వార్షిక సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

"కుష్ఠు అనేది స్థానికమైన సమస్య భయ ఎంతమాత్రంకాదు. అది ప్రపంచంలోని అందరి ఆరోగ్యానికి సంబంధించినది. ఈ వ్యాధిని మొదలంటా తుడిచిపెట్టాలి. కుష్ఠు నివారణ కార్యక్రమాల సంఘానికి ప్రశంసనీయం. ప్రజలు ఆపదలో ఉన్న పొరుగువారికి సహాయం తోడ్పడాలి. ప్రభుత్వము, స్వచ్ఛంద సేవా సంస్థలు, విదేశీ సంస్థలు, ముఖ్యంగా క్రైస్తవేతరులు దీనికి అభినందనీయులు."

లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: ఈ సంవత్సరం బడ్జెట్ తాలూకు అన్ని పద్దులకు సంబంధించిన గ్రాంటులను లోక్‌సభ ఆమోదించింది.

దొంగతనంగా సారా విక్రయమును నిరోధించడానికి హైదరాబాద్ నుండి ప్రత్యేక పోలీసు బృందాలను పంపుతున్నట్లు మంత్రి చెప్పారు.

సారాబట్టీలను స్థాపించుటకు అనుమతి కోరుతూ 40 దరఖాస్తులు వచ్చాయనీ, ఇంకా వానిపై నిర్ణయం జరుగలేదనీ మంత్రి ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశారు.

గీత పనివారిలో నిరుద్యోగ నివారణకు బృహత్ పథకం

మద్య నిషేధశాఖ మంత్రి అప్పారావు వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 16: ఆంధ్రప్రాంతములోని గీత పనివారికి పనిచూపించేందుకుగాను రాష్ట్రంలో వందనీరాన కేంద్ర కర్మాగార మూలస్థావనకు ఉద్దేశించిన బృహత్ ప్రణాళిక తయారు అయినట్లు మద్యనిషేధం, ఎక్సయిజ్ శాఖల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు నేడు ఇక్కడ చెప్పారు.

గతవెల ఇలాంటి కర్మాగారము ఒకటి పశ్చిమ గోదావరిజిల్లా నిడదవోలులో ప్రారంభించబడిందని, ఏప్రిల్ 19న మచిలీపట్నం కృష్ణాజిల్లా నూజివీడులో ప్రారంభమవుతుందని, త్వరలోనే గుంటూరుజిల్లా రేపల్లెల్లో మరొకటి ప్రారంభముగానున్నదని మంత్రి చెప్పారు.

ఈ కర్మాగారాలు ఒక్కొక్కదానిలో రోజుకు ఒకటన్న చక్కెర వుత్పత్తి అవుతుందని, స్థలం, యంత్రాలు వగైరాలకు మొత్తము రు. 1.60 లక్షలు ఖర్చు అవుతుందని శ్రీ అప్పారావు తెలియజేశారు. ఒక్కొక్క కర్మాగారములో 200 మందికి పని లభిస్తుందన్నారు.

ఈ కర్మాగారముల స్థాపనవలన గీత వారిలో నిరుద్యోగసమస్య తగ్గగలదని, ఒక్కొక్క కుటుంబము రోజుకు రు 3 లు సంపాదించుకోవచ్చని చెప్పారు.

ఉత్తరాంధ్రా కృష్ణాజిల్లా మండవల్లి సహకారసంఘ సమితి ప్రాంతములో నాల్గవ కర్మాగారము ఏర్పడవచ్చని మంత్రి చెప్పడంజరిగింది.

ఆనధికార సంస్థద్వారా మద్యనిషేధం అమలుపరచ ఈ సమితిలో పాటు సుబ్రహ్మణ్యం నాయకిత్వమున ప్రయోగాత్మకముగా ఒక పథకము అమలు జరుపబడుతుందనీ, నవచైతన్యము ఈ కార్యక్రమంలో ప్రధానాంశమనీ మంత్రి అన్నారు. సర్వోదయ కార్యకర్తలు ఇమ్మాపురుడే ఆచూకీనబట్టి ఎక్సయిజు సిబ్బంది దొంగబట్టీలను పట్టుకొని కేసులు పెడతారనీ, ఈ పథకము బాగానే పని చేస్తున్నదన్నారు.

తిరుపతి కొండపైన సారా విక్రయం జరుగుతున్నట్లు కొన్ని వేల క్రింటల పిర్యాదులు అందాయనీ, ఈ అవినీతిని నిరోధించుటకు ప్రత్యేక సిబ్బంది నియమింపబడినట్లు, ఇప్పుడు పరిస్థితి మెరుగు అయినట్లు, సారా విక్రయం నిలిచిపోయినట్లు మంత్రి చెప్పారు.

మద్యనిషేధము అమలులో నిర్మాణ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడలచుకున్నట్లు అమలు బాధ్యతను మద్యనిషేధములో నమ్మకముగల వారిపైన వుంచుటయే దీని ఉద్దేశ్యమని శ్రీ అప్పారావు తెలియజేశారు.

తెనాలి, విజయవాడలాంటి పట్టణాల్లో

లావోస్ రాజధానిలో అధికార పరివర్తనం!

సౌనానికోరన్ నాయకత్వం

బాంకాక్, ఏప్రిల్ 16: లావోస్ రాజధాని వియన్‌టియేన్‌లో అధికార పరివర్తనం జరిగిందని, శ్రీ లావోసౌనాని కోరన్ ఈ పరివర్తనాని తెచ్చిపెట్టారని ఇక్కడికి చేరిన వార్తల వల్ల తెలియవస్తున్నది.

ఈ విషయమై ఇక్కడి లావోస్ రాయబారిని పత్రికావిలేకరులు ప్రశ్నించగా ఆ విషయమై తానుగూడా విన్నానని ఆయన అన్నాడు.

అయితే లండన్‌లోని లావోస్ రాయబారి కార్యాలయానికాని, బ్రిటిష్ విదేశాంగశాఖకు గాని ఈ అధికార పరివర్తనాన్నిగూర్చి ఇంతవరకు ఎట్టి సమాచారం అందలేదు.

అదనపు శిస్తు ఆందోళన

సాగుతుందని లచ్చన్న ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 15: తమ అబుదు కోర్కెలకు ప్రభుత్వము అంగీకరించేవరకు సత్యాగ్రహం కొనసాగుతూ ఉంటుందని జాతీయ సత్యాగ్రహసమితి కన్వీనరు శాసనసభలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నేడు ఇక్కడ చెప్పారు.

కిషన్ సమ్మేళన ఏర్పాటుచేసిన ఈ సమితి నెలాఖరివేసు రోజులనుండి రాజ్యాంగము 17వ సవరణ, సర్దుబాటియంత్రణ ఉత్తర్వు, ధరల పెరుగుదల ఆదనపు భూమిశిస్తులకు వ్యతిరేకముగాను బంజర్లు పంచిపెట్టాలని కోరుతూను ఆందోళన సాగిస్తున్నది.

"సమితి కోర్కెలను ప్రభుత్వము ప్రతిఘటనూ నే ఉంటే 1965 జనవరి నుండి రైతులను సన్నులు చెల్లించకుండా ప్రభుత్వాన్ని ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు లాగిస్తామని శ్రీ లచ్చన్న పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఉద్యమంలో తరువాత ఘట్టముగా మంత్రులకు ఎక్కడిక

గుంటూరు, కర్నూలు, నెల్లూరు మెట్ట తాలూకాలతో కొత్త జిల్లా

ప్రభుత్వాలోచన : నర్సరావు పేట న్యాయవాదులసభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి) నరసారావుపేట, ఏప్రిల్ 16:

"ఆంధ్రప్రదేశ్‌లో మరొక కొత్త జిల్లాను ఏర్పాటుచేసే ఆలోచన వున్నట్లు" నేడు ఇక్కడ న్యాయవాదుల సమావేశములో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. కర్నూలుజిల్లాలోని నల్లమల అడవుల దిగువప్రాంతము, గుంటూరుజిల్లాలోని మెట్టతాలూకాలు, నిమ్మకొండకు అనుకొనివున్న నెల్లూరుజిల్లా సరిహద్దు ప్రాంతము ఈ కొత్తజిల్లాలో వుంటాయి.

శరణార్థుల సమస్య

రాష్ట్రపతికి శారదా పీఠాధిపతి విజ్ఞప్తి

జామ్‌నగర్, ఏప్రిల్ 16: తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థులు భారత దేశంలో సుఖంగా పునరావాసం అయ్యేటట్లు కేంద్ర ప్రభుత్వం ఉన్న సర్వులు తీసుకోవలసి ఉన్నదని శారదా పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య స్వామి సూచించారు.

శరణార్థుల సమస్యలపై తన కడేక విజ్ఞప్తులు, లేఖలు వచ్చి ఉన్నాయని, భారత దేశంలోకి ప్రవేశించటంలో వారువడుతున్న కడగండ్లను వివరిస్తూ ఈ లేఖలు వ్రాయబడ్డాయని శ్రీ స్వామి లవారు చెప్పారు. రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ లిఖితరూపంగా ఏకీభవిస్తూ సానుభూతి పూర్వకంగా పరిశీలిస్తానని సమాధానమిచ్చారు.

జిల్లా పరిషత్తులక్రింద కు మున్సిపల్ స్కూళ్లు మార్పు

ముఖ్యమంత్రి విశదీకరణ : మూడవ తరగతివరకు స్త్రీలనే ఉపాధ్యాయినులుగావేసే యోచన

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఏప్రిల్ 15:

"పురపాలక సంఘాల యాజమాన్యంలోని పాఠశాలలను జిల్లా పరిషత్తుల ఆధ్వర్యంలోకి మార్చేందుకు ఆర్థికారం లేదు. ఉద్యోగుల ప్రమోషన్లకు వీలుగా వుంటుందేమోనని ప్రణాళికా, విద్యా, పురపాలక సంఘ శాఖల మంత్రులు ఈ విషయమై యోచించారు. అంతేగాని నిర్ణయం ఏమీ జరుగలేదు," అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వివరించారు.

ఇక్కడ జరిగిన తూర్పు గోదావరిజిల్లా మునిసిపల్ ఉపాధ్యాయుల మహాసభకు గత బుధవారం ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇంకా ఇలా చెప్పారు: "జిల్లాపరిషత్తులకున్న బాధ్యతలు : ఈ ఆదనపు బాధ్యతను వారు కోరటం లేదు. పురపాలక సంఘాల యాజమాన్యంలోని పాఠశాలను జిల్లాపరిషత్‌ల ఆధ్వర్యంలోకి మార్చే యోచన చాలామంది శాసనసభ్యులకు అంగీకారంగా లేదు. ఇందును గురించి మీరేమీ అంతోళనపడకండి.

ఇప్పుడు అభివృద్ధికర కార్యక్రమోద్యోగులకు గౌరవస్థానం యివ్వబడుతున్నది. అట్టి స్థానానికి జీతాలు పెరగలేదేమని మీరు ప్రశ్నించవచ్చు. ఒకే వృత్తివారికి ఒకే స్థానం జీతాలుండాలనేదే నా అభిప్రాయం వేతనపు స్కేళ్లు అట్లా మార్పు చేశాం. దరల పెరుగుదలవల్ల ఆదనపు కరువుభత్యం సెంచాము. ధరలు పెరగకుండా చేయుటానికి ఒక 'కానుగోలు సంస్థ' ఉందాలని నా అభిప్రాయం. కన్జూమర్స్ స్టోర్స్‌కు ఇచ్చినవారు శుద్ధ, మందులు ఇస్తామన్నారు. ముందు ముందు ధరలు అదుపులోకి రావచ్చునని నా ఆశ.

తెలుగు భాషలో పరిపాలన జరగాలనుకొంటున్నాము. అసలు పంతుళ్లంటేనే గౌరవం తక్కువ, అందులో తెలుగు పంతుళ్లంటే మరీ లోకువ. అట్టి మనస్తత్వం వదలాలి. బాలలను ఉదాత్త పౌరులుగా, సదవడిక, నీతి, బాధ్యతలు తెలుసుకుని ఆదరించేవారిగా తయారు చేయండి. మూడవ తరగతి వరకు స్త్రీలనే ఉపాధ్యాయులుగా నియమించే యోచనకూడా ఉన్నది".

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ సి. వి. కృష్ణంరాజు బహదూర్ ప్రసంగిస్తూ మునిసిపల్ ఉపాధ్యాయులకు ఉద్యోగవిరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంచవచ్చునన్నారు. శ్రీ మన్నెం శ్రీ పాతుల వీరభద్రరావు (ఎం.ఎల్.ఎ.) స్వాగతం చెప్పారు. శ్రీ కె.ఎస్.ప్రకాశరావు స్వాగతం వినతిపత్రం చదివి ముఖ్యమంత్రి లిఖితపూర్వకంగా అందులోని క్రింది 10 కోర్కెలను తీర్మానాలుగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించడమైనది.

ఉపాధ్యాయుల కోర్కెలు

(1) జి.వో.ఎం.ఎస్.నం. 58 ప్రకారము ఆదనముగా రు రేలు డి.ఎ. పెంచి ఉపాధ్యాయుల యిబ్బందులు తొలగించుటకు హామీ చేసిన కృషి ప్రశంసనీయం. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతముగా పెరిగిపోయిన ఈ రోజులలో ఈ 5 రూపాయలు చాలనే సంగతి విజ్ఞులైన తమకు తెలిసినదే.

(2) జి.ఒ.నం.3231 తి 12—10—61 ప్రకారము ఎలిమెంటరీ పాఠశాలలో 2:3 సెకండరీగ్రేడు టీచర్లను అప్పయింటు మెంటు చేయు అగ్రహారం మునిసిపాలిటీలో కూడ అమలజరుపగలను. నేలపరచవలసిందిగా కోరుచున్నాము.

(3) రెసిడెన్షియల్ పాఠశాలలో 4 గురు ఉపాధ్యాయులు కలిగివుండాల్సిన కార్యక్రమ డ్యూటీ ఎలవెన్సులు యివ్వబడుతున్నవి. స్పెషల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డ్యూటీ ఎలవెన్సులు యివ్వబడలేదు. జి.ఒ.నం 1079 16—4—62 ప్రకారము ఉపాధ్యాయులందరూ ఒకే డ్యూటీలో వున్న ఎలిమెంటరీ పాఠశాలల హెడ్మాస్టర్లకు కూడా డ్యూటీ ఎలవెన్సులు యిస్తించవలసిందిగా కోరుచున్నాము.

(4) ప్రభుత్వమువారి ఉద్యోగులకు మ్యూజిక్ మరియు డ్రాయింగ్ ఉపాధ్యాయులకు ఒకే అర్హత కలిగినవారికి వేర్వేరుగా నిర్ణయించి వస్తున్నటికీ సెకండరీ పాఠశాలలో పనిచేయు ముప్పైవారికి మరియొక విధముగాను యివ్వబడుతున్నారు. ఆ భేదము తొలగించి ఒకే అర్హత గలవారికి ఒకేవిధముగా జీతములు యిస్తించవలసిందిగా కోరుచున్నాము.

(5) 1933 మద్రాసురాష్ట్ర చట్టపరమునగాక ఉపాధ్యాయుల తీరు నిలంధనల ఫండమెంటల్ రూల్సుకు అనుగుణముగా సరిదిద్దవలసినదిగా కోరుచున్నాము.

(6) పోస్టుగ్రేజుబట్టిగాక గ్రేడుబట్టి ఉపాధ్యాయుల జీతములు యిస్తించవలసిందిగా కోరుచున్నాము.

(7) ఉపాధ్యాయుల బిడ్డలకు 7వ ఫారం వరకూ ఉచిత విద్యాసౌకర్యములు కలిగించవలసినదిగా కోరుచున్నాము.

(8) మాకోర్కెల ప్రకారము ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ వయస్సుపరిమితి 58 సంవత్సరములకు పెంచినందున మా కృతజ్ఞతాభివందనములు సమర్పించుకొనుచూ, యీ ఉద్యోగ విరమణ వయస్సుపరిమితి 60 సంవత్సరములవరకూ పెంచవలసిందిగా కోరుచూ, ఈ సౌకర్యమును అన్ని ఎలిమెంటరీ సెకండరీపాఠశాలలో పనిచేయుచున్న అందరు ఉపాధ్యాయులకు వర్తింపజేయుటకు కోరుచున్నాము.

(9) విజ్ఞులైన తమకు తెలిసినదే మరొక విషయంలో మానవీయపూర్వక మనవి. చిరకాలంగా బస్తీలలో — మున్సిపల్ నగరాలలో ప్రాథమిక విద్య — సెకండరీ విద్య ఆ యా పురపాలక సంఘాల యాజమాన్యంలో సమర్థవంతంగా నిర్వహింపబడుచున్నదన విషయంతమకుఅతగత మేగదా. ప్రజాభిప్రాయం పాటించినా—నిర్వహణ, పరిపాలన తీరు నాలోచించినా — తుదకు విద్యాశాఖవారి అభిప్రాయం సేకరించినా—పురపాలక సంఘాల ఆదీనంలోని ప్రాథమిక విద్యాలయాలుగాని, సెకండరీ విద్యాలయాలు గాని జిల్లాపరిషత్తుల ఆధ్వర్యంలోకి మార్చవలెననే యోచన కనుకూలంగా ఉండవని తమరు గ్రహించగలరు. మేము తమకు మనవి చేసేదికూడ అట్టి యోచన ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోక — పట్టణాలలోని విద్యాసంస్థలు యదాతథంగా పురపాలక సంఘాల ఆదీనంలో ఉంచవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

(10) ఉపాధ్యాయులు నివాసముండుటకు గృహ వసతి లేక యిబ్బంది పడుచున్నారు గావున గృహములు నిర్మించి యివ్వు పథకమును వెంటనే అమలుపర్చవలసినదిగా కోరుచున్నాము.

అనంతరం మున్సిపల్ ఉపాధ్యాయ దళం వారు బుర్రకథ చెప్పారు. శ్రీ పోతాబత్తుల వెంకట్రావు వందన సమర్పణ చేశారు.

జిల్లామున్సిపల్ ఉపాధ్యాయసంఘానికి క్రింది వారు కార్య నిర్వాహకులుగా ఎన్నికైనారు : అధ్యక్షుడు — శ్రీ ఎం. వీరరాఘవరెడ్డి (రాజమండ్రి), ఉపాధ్యక్షులు — శ్రీ ఎస్.చక్రపాణి (కాకినాడ), శ్రీ వి.వేంకటేశ్వర్లు (అమలాపురం) కార్యదర్శి — శ్రీ కె.ఎస్.ప్రకాశరావు (రాజమండ్రి), సహాయ కార్యదర్శి — శ్రీ వై.సూర్యయ్య (కాకినాడ), సభ్యులు—సర్వశ్రీ సి.వి.సూర్యారావు (కాకినాడ), వి.డి.శామ్యూల్ (ద్రాక్షారామ) కె.సి.లక్ష్మణమూర్తి (రామచంద్రపురం), కె.ఎస్.ఎస్.శర్మ (అమలాపురం), కె. బాలాంత్రపు దుర్గా ప్రసాదరావు (పిఠాపురం), పి.వెంకట్రాజు (పెద్దాపురం).

ప్రాథమికోపాధ్యాయ సంఘ సమావేశం

రాజమండ్రి పట్టణ మునిసిపల్ ప్రాథమికోపాధ్యాయసంఘవార్షికసమావేశంగతమంగళవారం పురపాలక సంఘ సమావేశ మందిరంలో కమిషనర్ శ్రీ టాకూర్‌లాల్ అధ్యక్షతనను జరిగింది. శ్రీ పాతుల వీరభద్రరావు జాతీయ పతాకారోహణోత్సవం జరిపారు. పురపాలకాధ్యక్షులు సభాప్రారంభోత్సవం చేశారు. కార్యదర్శి శ్రీ కావూరి సూర్య ప్రకాశరావు సంఘం యొక్క సంవత్సర కార్యకలాపాల నమ్మాడ్డిస్తూ నివేదిక చదివి సమర్పించారు. అడ్వకేట్ శ్రీ ఎం.ఎల్.ఎస్. రెడ్డి, కుమారి టి.ఎ.సరోజా దేవి (ప్రభుత్వ స్త్రీల హైయర్ సెకండరీ స్కూలు ప్రధానోపాధ్యాయిని), యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ కూరిక విద్యాసాగర పాపారావు, శ్రీ శంకర కృష్ణమూర్తి (ప్రదేశ్ యూనైటెడ్ కార్యదర్శి) గార్లు ప్రసంగించారు. రాబోవు సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షులు :— శ్రీ రాజకొల కామేశ్వరరావు, ఉపాధ్యక్షులు :— శ్రీ గోవిందయారి సత్యనారాయణ, కార్యదర్శి:— శ్రీ కావూరి సూర్య ప్రకాశరావు, సహాయ కార్యదర్శి :— శ్రీ నామ అమృతరావయ్య : శ్రీయుతులు ఎం.ఎస్.పాల్, ఇల్లూరు అప్పారాయుడు, కె.సి.సి.మహాయాజులు, జి.నాగిలి.ఎస్.మీరాసాహెబ్, జి.వెంకాయమ్మ ప్రభృతులు 18 మంది కార్యవర్గ సభ్యులు.

గోదావరి రోడ్ వంతెన

ఆర్థిక మంత్రికి ఆంధ్ర ఎం.పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: గోదావరి నదిపై రెండవ రైలువంతెనతోపాటు రోడ్డు వంతెన నిర్మాణాన్ని కేంద్రప్రభుత్వం ఆమోదించాలని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటుసభ్యుల ప్రతినిధివర్గంవారు ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కోరారు.

ఈ విషయాన్ని పరిశీలిస్తానని శ్రీ కృష్ణమాచారి తమకు చెప్పారని ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎం. తిరుమలరావు చెప్పారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య, శ్రీ హెచ్. పి. పాండ (కాం) శ్రీమతి విమలాదేవి (కమ్యూ) గార్లతోసహా 12 మంది పార్లమెంటుసభ్యులు సంతకాలుచేసిన విజ్ఞాపనపత్రాన్ని ప్రతినిధివర్గంవారు ఆర్థికమంత్రికి సమర్పించారు. అందులో ఆలావుంది: "గోదావరినదిపై రోడ్డు వంతెన నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగం భరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినది. తక్కిన సగం ఖర్చుకు డబ్బు యివ్వడానికి రైల్వే, రవాణాశాఖలు సముఖతను చూపాయి. ఆంధ్రప్రదేశ్ కోస్తాజిల్లాలలో ఈ రోడ్డువంతెన అమరి ప్రయోజనాలగూర్చి బలమైన ప్రజాభిప్రాయముకూడ వున్నది. గోదావరిపై రోడ్డువంతెన నిర్మాణము అర్థికంగా దేశానికి ముఖ్యము, ఈ వంతెన నిర్మాణమువల్ల, మట్టు తిరిగిరావడం తప్పుతుంది.

నూతన రైలువంతెన నిర్మాణము ద్వారా కల్పించిన సమ్మత అవకాశాన్ని జారవిడుచు కోరదు."

షేక్ అబ్దుల్లా అస్వస్థత

బనిహాల్, ఏప్రిల్ 16: కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లాకు కొద్దిగా మస్తిష్కవేదనందున 'కాశ్మీర్'లోయప్రాంతంలో ఆయన ప్రవేశం ఆలస్యమయింది.

అబ్దుల్లాకు నిన్న రాత్రినుంచి జ్వరం లగుటలతోంది. కంఠం బొంగురుపోయింది. ఆయన పరిస్థితి చెమ్మళిస్తే ఈ సాయంత్రం కాశ్మీర్‌లోయ ప్రాంతానికి ప్రయాణం కొనసాగించవచ్చు.

కమ్యూనిస్టుపార్టీ 7-వ కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: భారత కమ్యూనిస్టుపార్టీ 7-వ కాంగ్రెస్ సెప్టెంబరులో ముంబాయిలో జరపవలానికి పార్టీ జాతీయ సమితి నిర్ణయించింది.

పార్టీ కేంద్ర కార్యవర్గం నియమించిన ముసాయిదాసంఘం పార్టీ కార్యక్రమాన్ని, విజయవాడ కాంగ్రెస్ అనంతర పరిణామాలనైనా, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఎదుర్కొంటున్న సిద్ధాంత సమస్యలనైనా, పార్టీ నైతికనైనా నివేదికలనూ తయారుచేస్తుంది. ఇవన్నీ మే 2 వ వారంలో జరిగే జాతీయ సమితి-సమావేశంలో చర్చించబడి ఖరారు చేయబడతాయి.

'మత వైషమ్యాలను రెచ్చగొట్టేదేమీ చెప్పరాదు'

"సమాధానాన్ని" పాటించాలని పాక్ ప్రభుత్వానికి శ్రీ శాస్త్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: మరోసారి భారత, పాకిస్తాన్ జాతీయాంగమంత్రుల సమావేశం జరుగనున్న ఈ సమయంలో, ఉభయదేశాలలో మతవైషమ్యాలను రెచ్చగొట్టే మాటలేమీ చెప్పరాదని ఉభయప్రభుత్వాలమధ్య కుదిరిన సమాధానాన్ని పోస్టుఫోలియో లేని మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు పాకిస్తాన్ ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

ఇటీవల జరిగిన పాకిస్తాన్, భారత జాతీయాంగ మంత్రుల సమావేశంలో సమాధానము కుదిరినదని శ్రీ శాస్త్రి చెప్పారు.

పాకిస్తాన్‌లో భారత-పాకిస్తాన్ జాతీయాంగ మంత్రుల సమావేశం జరుగడానికి ముందు "మత్తిల్ ముస్లింల నందడానికి భారత్ ఒడిగట్టవచ్చు" నని నేటిఉదయం పాకిస్తాన్ రేడియో చేసిన ప్రసారం విషయాన్ని శ్రీ పాండేజారుగా ప్రభుత్వదృష్టికి తేగా, రెండుదేశాల సమావేశమూ శ్రీ శాస్త్రి ఇలా చెప్పారు : "పాకిస్తాన్‌నుంచి వచ్చే రేడియో ప్రసారాలు అంత దోహదకరంగా లేవు. ఉభయ దేశాల జాతీయాంగమంత్రుల ద్వితీయ సమావేశం జరుగనున్న ఈ సమయంలో, ఉభయ దేశాలలో మతవైషమ్యాలను కల్పించే లేదా ఉద్బలా చేసేదేమీ చెప్పరాదని మనము పాకిస్తాన్ ప్రభుత్వదృష్టికి తేవాలి. ఈ విషయంలో సభ్యులలో నేను ఏకీభవిస్తున్నాను."

ఇరుదేశాల దుష్ప్రచారం కొనసాగిస్తుంటే పాకిస్తాన్‌తో ఎన్నిసంధులు కొనసాగించవచ్చునూ వ్యర్థమవుతుందనీ ప్రభుత్వదృష్టికి తేవాలని శ్రీ పాండేజారుగా ప్రభుత్వాన్ని కోరారు.

హిందీప్రచారసభ, హైదరాబాద్ :

ప్రథమ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 14 : హిందీ ప్రచార సభ, హైదరాబాద్ వారు 1964 మార్చిలో నిర్వహించిన హిందీ ప్రథమ పరీక్షలో ఉత్తీర్ణులైన వారి నంబర్లు.

ప్రతిభతో ప్యాసయిన వారి జాబితా

నెం 4020 కుమారి మొవ్వల్తి శ్రీదేవి, (మొవ్వ సుబ్బారావు కుమార్తె) మూల్పూరు కేంద్రమునుండి 87మార్కులు తెచ్చుకొని ప్రథమ శ్రేణిలోనూ, నెం 2958 మహమ్మద్ గౌస్, నెం 4622 కుమారి మంచం లక్ష్మి సరసాంబ 86 మార్కులతో ద్వితీయశ్రేణిలోను, నెం 4629 కుమారి మంచం శశిదేవి 84 మార్కులతో తృతీయశ్రేణిలోను ప్యాసయినారు.

మొదటి తరగతి : 119 35 74 75 77 220 23 25 28 29 30 65 57 59 85 313 21 25 26 27 504 05 616 46 48 51 54 55 61 63 65 69 75 82 85 87 96 97 709 11 15 17 91 806 20 25 26 27 32 42 49 52 55 64 67 70 71 74 77 83 92 96 903 04 05 08 20 27 29 32 46 47 52 62 70 73 88 1003 1113 22 369 73 80 97 616 61 74 75 76 79 85 87 770 91 832 53 86 92 906 15 16 48 74 75 76 77 80 81 2021 46 48 54 56 80 85 96 115 17 18 20 37 48 211 470 96 546 47 50 62 67 69 606 14 15 30 31 36 61 736 37 47 79 86 813 95 98 904 08 10 13 14 15 20 23 26 31 32 44 46 47 48 53 54 56 58 59 65 68 72 91 97 3001 03 12 13 19 20 48 55 61 87 88 89 90 91 101 03 04 07 27 28 29 31 32 35 36 48 73 74 206 39 45 64 73 302 40 47 49 56 57 76 80 81 83 541 72 73 74 82 83 93 95 613 14 18 27 31 69 74 75 87 88 89 91 94 714 15 16 23 28 51 53 67 914 25 30 45 80 86 99 4008 14 17 20 33 37 39 45 63 74 76 77 79 81 83 86 98 100 30 36 50 78 79 84 85 86 87 88 89 90 91 97 200 01 11 41 47 60 63 65 67 70 79 83 300 30 37 46 87 88 95 99 400 32 36 72 85 89 90 91 92 97 500 18 19 20 22 26 58 65 71 98 602 04 09 17 22 23 29 64 65 66 67 69 74 95 96 97 98 784 98 814 75 910 42 53 69 72 80 85 90 94 5002 03 07 15 19 20 29 54 55 64 67 69 82 211 12 17 19 21 24 76 78 84 93 400 01 02 03 06 20 21 61 93 97 99 539 77 697 702 14 16 21 29 59 65 66 78.

రెండవ తరగతి : 7 8 20 22 27 36 50 51 53 77 93 107 24 25 26 27 29 32 36 39 42 48 49 52 54 58 64 65 67 70 71 72 73 76 78 82 87 216 17 19 21 24 26 34 39 48 55 58 63 65 73 81 82 83 96 300 14 15 16 20 22 23 29 32 33 34 35 36 39 416 28 43 72 512 13 15 24 25 43 67 68 71 72 73 98 607 11 13 21 23 45 49 52 53 56 57 59 60 62 64 66 70 73 78 80 81 83 84 700 04 07 10 13 19 21 28 30 43 45 46 85 86 87 93 99 800 04 07 11 12 15 16 18 21 22 23 24 28 33 34 35 37 39 41 43 50 51 53 54 56 57 58 59 60 68 69 72 73 75 76 78 80 82 91 93 95 97 98 900 01 02 06 07 09 10 15 17 18 21 22 33 35 38 41 42 48 49 50 58 59 60 61 63 64 65 66 67 68 69 71 72 74 75 76 79 81 86 87 89 90 92 93 94 95 96 97 98 1001 04 12 14 15 16 17 19 20 21 34 35 43 45 65 71 72 83 85 88 89 90 91 92 94 1100 02 04 08 12 14 15 16 17 18 19 23 24 26 27 30 32 33 34 36 37 43 44 46 49 50 54 58 59 60 61 63 67 69 70 71 75 94 212 13 21 38 54 315 21 24 25 28 50 53 58 59 62 79 84 86 87 409 15 91 501 04 05 39 41 44 46 52 54 76 89 609 17 18 21 22 23 24 29 32 35 40 42 47 53 62 63 66 69 70 77 78 80 82 83 86 88 89 90 93 95 96 97 703 04 06 13 18 21 22 23 26 27 28 29 31 34 47 51 6 69 71 74 75 77 79 80 81 89 90 93 95 96 97 98 800 02 03 04 05 06 07 10 11 18 19 25 27 43 48 49 55 56 57 68 70 74 76 78 79 84 87 88 91 99 902 04 05 09 10 11 12 13 14 17 24 33 49 53 58 62 63 64 68 78 79 89 90 92 93 2009 15 16 30 34 35 36 40 41 45 51 52 55 58 60 63 64 65 81 83 87 91 93 94 97 112 16 19 22 26 27 28 29 31 33 38 40 41 42 43 49 51 52 55 64 66 68 70 72 73 74 76 78 80 81 83 205 15 16 21 22 36 48 50 58 59 73 78 88 95 96 97 99 306 08 10 15 21 22 23 24 25 43 46 47 48 49 56 411 32 45 47 48 58 59 89 95 541 43 48 63 70 92 602 03 10 17 21 32 47 52 55 59 68 73 78 92 96 709 14 18 19 69 70 75 76 81 83 84 90 801 02 16 23 24 34 42 45 47 57 65 66 67 68 86 90 93 96 97 901 03 05 06 07 12 16 17 21 22 25 28 34 35 36 37 38 41 45 50 55 57 60 64 67 69 70 71 77 79 81 82 83 88 89 90 93 94 3010 14 18 21 24 51 52 66 74 92 93 94 95 96 97 98 99 100 02 05 13 15 16 21 22 23 24 25 33 37 46 49 50 51 52 57 58 59 60 68 69 75 88 89 90 91 207 08 10 40 46 47 48 49 50 53 55 56 57 60 65 68 69 71 72 74 75 76 77 78 80 81 82 84 89 91 93 94 98 301 33 35 37 38 39 41 46 54 58 60 65 66 67 69 71 74 77 82 84 87 88 89 91 97 99 404 05 18 24 25 26 33 50 53 57 61 62 65 70 76 79 99 501 10 17 18 19 26 27 28 30 33 35 43 57 58 66 71 78 81 85 86 87 88 92 94 600 01 04 08 10 11 16 17 20 21 22 25 26 29 32 40 41 42 43 48 53 54 55 60 61 63 65 67 68 70 72 73 76 77 79 80 82 83 86 92 93 96 98 707 12 17 19 24 26 31 32 34 35 36 37 40 45 46 47 48 49 50 56 57 63 64 68 70 71 73 75 78 79 83 87 93 96 97 806 15 18 19 21 22 36 45 50 60 66 68 76 78 80 81 82 83 84 95 97 903 08 24 26 28 31 32 34 44 46 55 64 66 68 69 71 72 73 74 91 93 95 4005 07 10 28 32 35 38 42 47 48 49 50 54 60 66 67 70 73 75 78 82 84 87 88 89 90 97 103 06 14 15 16 20 24 34 35 41 48 56 64 65 72 74 76 80 83 94 202 03 05 06 07 08 09 12 13 14 16 18 20 22 23 31 34 35 36 38 39 40 42 46 48 49 50 52 58 59 61 64 66 68 69 86 89 91 92 94 95 96 97 98 303 26 28 31 32 38 41 42 43 44 54 55 62 63 64 66 68 72 82 85 86 90 94 405 08 09 22 25 35 38 65 79 84 87 88 96 98 99 521 23 24 42 44 46 47 54 59 60 66 69 72 74 76 77 82 84 88 89 90 95 96 600 05 10 13 15 27 28 31 32 34 62 63 71 75 78 79 81 84 86 91 92 99 702 06 07 16 17 19 25 27 51 68 82 94 95 97 802 09 17 18 36 39 62 68 69 79 80 81 900 09 11 12 14 17 18 19 21 22 26 39 44 52 54 59 65 67 70 77 81 82 87 92 95 96 99 5004 05 06 13 16 17 18 21 35 39 40 42 47 59 80 86 91 111 14 37 47 74 206 10 18 25 73 75 77 79 81 83 85 86 88 94 97 301 03 04 06 08 09 10 15 18 19 22 23 25 30 57 92 95 98 404 05 07 10 12 18 53 58 60 62 65 67 80 88 94 95 96 504 25 26 29 31 35 45 48 49 62 78 80 88 601 12 13 14 39 44 83 89 90 96 99 700 01 09 17 25 26 27 43 45 48 50 63 68 69 76 77 90.

మూడవ తరగతి : 1 2 3 4 5 6 9 15 16 17 19 21 23 24 25 26 28 31 33 34 35 37 42 44 45 46 48 49 54 58 60 62 63 66 67 69 70 71 72 73 74 75 78 80 82 83 84 85 86 87 89 90 92 94 96 97 98 99 100 01 04 06 09 11 13 18 20 22 23 28 30 31 33 34 37 38 41 43 45 47 53 55 56 57 59 60 61 62 66 68 69 79 80 81 84 85 90 92 96 97 98 200 06 08 09 10 12 13 18 22 33 37 38 40 41 42 43 46 52 54 71 78 84 86 97 98 304 06 07 08 10 11 18 19 24 28 30 40 41 44 45 46 47 49 50 51 52 55 56 57 58 59 63 65 66 68 69 70 71 74 75 76 92 96 97 98 99 400 03 04 05 06 07 08 09 11 12 13 14 15 17 19 20 21 24 25 26 27 29 30 31 32 33 34 35 36 37 38 39 42 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 59 60 61 62 64 67 70 73 76 78 79 81 82 83 84 85 86 87 89 502 07 08 10 11 16 17 18 20 21 23 26 27 28 29 30 34 35 37 39 44 45 46 47 48 49 50 55 56 67 58 59 60 61 62 63 64 65 66 69 70 72 73 74 75 76 77 79 80 81 88 90 91 92 93 94 95 97 608 09 10 12 14 15 17 22 24 25 26 27 28 30 32 37 39 40 41 43 44 50 67 71 72 74 76 79 88 92 93 99 702 03 16 18 22 24 25 29 31 32 33 34 35 36 38 39 41 42 56 57 58 59 62 64 65 74 76 77 79 80 81 84 88 89 90 92 94 95 96 97 802 03 05 08 09 10 13 14 17 31 38 40 44 45 46 61 62 65 68 79 81 84 86 88 89 911 12 13 23 25 28 30 31 34 36 39 43 45 53 78 80 82 91 1005 07 08 09 11 13 18 28 31 37 38 40 41 42 44 46 47 48 56 62 63 68 69 73 74 75 78 79 80 81 82 86 87 93 95 96 97 99 103 06 07 11 20 21 25 28 31 33 45 47 48 52 53 55 62 65 74 76 78 79 80 90 93 1201 02 06 09 10 14 15 17 18 20 22 24 29 31 32 33 34 35 36 39 40 43 45 48 49 58 60 63 71 75 76 78 79 81 82 83 84 85 87 88 91 92 93 96 99, 800 01 03 05 06 13 20 21 22 23 24 27 29 35 44 47 52 54 55 64 72 73 76 78 82 83 84 88 90 96 99 901 05 08 15 16 20 25 28 32 34 35 36 38 43 46 47 50 51 55 56 57 58 60 61 62 63 64 66 73 74 83 84 86 88 89 93 98 5009 10 11 14 24 25 26 28 31 32 33 34 36 37 38 41 43 45 48 49 50 51 52 60 66 68 70 71 72 74 81 84 87 88 96 98 99 101 04 06 07 10 12 16 17 19 23 26 27 29 30 31 32 35 43 55 56 58 59 71 73 88 91 92 96 98 202 14 15 16 26 36 37 41 42 46 62 71 74 82 87 89 90 95 96 98 302 05 11 14 17 20 21 24 26 27 29 32 36 34 37 38 39 40 41 47 60 63 66 69 76 80 88 90 91 93 94 408 09 11 13 14 15 16 17 19 28 29 30 32 36 37 39 43 44 45 46 47 49 50 51 52 54 55 56 57 59 66 74 81 87 98 505 16 19 22 24 34 37 38 43 46 47 50 52 54 60 65 76 79 81 82 83 84 85 87 96 604 05 07 09 16 19 20 22 23 25 28 29 31 34 36 37 38 40 41 42 43 48 49 50 51 55 59 65 70 78 79 82 86 91 92 98 705 07 11 13 15 18 23 24 28 33 44 46 47 49 51 53 55 57 61 62 64 72 74 75 79 83 86 87 88 89 92 93 96 99 802 05 10 15 20.

(1) తి. విజయానారు, (2) మంచాల, (3) కేసర్, (4) నాగిన కేంద్రం ఫలితాలు పరిశీలనలో ఉన్నాయి.

హోం మంత్రుల చర్చలో ఒప్పందం

హబీబుల్లాఖాన్ వివరణ

రావల్పిండి, ఏప్రిల్ 15 : భారత పాకిస్తాన్ దేశాలలో మతసమ్యత పునరుద్ధరణ, అల్పసంఖ్యాకులలో భద్రత గురించిన విశ్వాసం కల్పించడం, విషయమై చెప్పదగిన నిర్దుష్టమైన నమ్మదం ఐటీలి దేశీయాంగ మంత్రుల సమావేశంలో కుదిరిందని పాక్ దేశీయాంగ మంత్రి శ్రీ హబీబుల్లాఖాన్ నేడు పాకిస్తాన్ జాతీయ శాసనసభలో వెల్లడించారు. కనుక కలకత్తాలోనూ, ఇతర ప్రాంతాలలోను ముస్లింల వధ చర్చించాలని కోరే తీరాలు తీర్మానాన్ని అమోదిస్తే, ఇక జరుగనున్న రెండు ముఖ్యం చర్చలకు ఆటంకం కలిగించవచ్చునని నూచించారు.

"ఈ మధ్య జరిగిన డిల్లీ చర్చలు సగం విజయవంతమా లేక సగం విఫలమా చెప్పడం కష్టం. భారత్‌నుంచి ముస్లింల వంపివేత, తూర్పుపాకిస్తాన్ నుంచి హిందూవుల వలస, వచ్చే చర్చలకు వాయిదావేశాం. మొదటి ముప్టులో ఉభయులం ఎవరి ప్రతిపాదనలు వారు చేశాం. కాని ఒకరితోవొకరు ఏకీభవించలేకపోయాం. అయితే విషయాలు వచ్చినట్లు భావించవద్దు. ఇంకొకసారి తిరిగి చర్చిస్తాం. ఏమయినా ఈ చర్చలు విజయవంతం కావాలనే పాకిస్తాన్ ఆశిస్తున్నది."

తీర్మానం చర్చకు సభాపతి తేదీని నిర్ణయించలేదు. అంతకుముందు అబ్దుల్ పాక్ అమెరికన్ నౌకాదళం భారత ప్రభుత్వ ప్రత్యామ్నాయాన్ని హిందూమహాసముద్రంలో ప్రవేశించిందని ఆరోపిస్తూ ప్రతిపాదించిన దలచిన తీరాలు తీర్మానానికి అనుమతి నిరాకరించబడింది.

చైనా నాయకుని బుర్రలో పురుగులు

క్రుశ్చేవ్ వ్యాఖ్య: విప్లవ నినాదంపై గోముల్కా విమర్శ

మాస్కో, ఏప్రిల్ 15: రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ నేడు రష్యా - పోలెండ్ మైత్రి సమావేశంలో ప్రసంగిస్తూ మధ్యలో కొద్దిసేపు చైనా నాయకులను పరిహసించారు.

"ఆ చైనాలో ఒకాయన వున్నాడు. అయన బుర్రలో పురుగులున్నాయి. ఆ పిచ్చి పెట్టుకుంటాయి. వంకర టింకరగా ఆలోచిస్తాయి. అయన తానే ప్రపంచాన్ని నడిపిస్తున్నట్లు భావించుకుంటాడు." అని వ్యంగ్యంగా విమర్శించారు. క్రెమ్లిన్‌లో జరిగిన ఈ సమావేశంలో 6 వేల మంది పాల్గొన్నారు. శ్రీ క్రుశ్చేవ్ 90 నిమి. సేపు ఇలా ప్రసంగించారు.

"చైనా నాయకుల లెక్కప్రకారం నేను మన కార్మికులను పిలిచి విప్లవానికి అనుకూలమా ? కాదా ? అని అడగాలి. వారు అనుకూలమేనని జవాబివ్వాలి. నే నప్పుడు 'ఎంత దురాశమీకు ? వస్తిస్థితి హీనమవుతుందన్న ప్రమాదాన్ని గుర్తించండి' అని చెప్పాలి అన్నింది. ఇంతకూ దీనివల్ల ఒరిగేదేమీ లేదు. అంతా వేళాకోళంగా, తమాషాగా, పుంటుంది."

"ఈ చైనా నాయకులు తమ విప్లవాన్ని ఎగుమతి చేయటం వల్ల సోషలిస్టు శిబిరంలో పెద్దచీలిక తెచ్చారు. ప్రస్తుత పరిస్థితి సోవియట్‌పార్టీ తప్పుకాదు, ఇతర పార్టీల తప్పుకాదు. చైనా నాయకులతో తగవును మా పార్టీ రెచ్చగొట్టలేదు. కాని నేటి పరిస్థితి మాత్రం చాలా తీవ్రంగా వున్నది. చీలిక తేవాలనే చైనా నాయకులు ఉద్దేశం. భౌతికమఖాల పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నామని, విప్లవ శక్తిని పిలిబెట్టటం లేదని, మనపై చైనా నాయకులు ఆరోపణ చేస్తున్నారు. మన ప్రజలు చాలా లావెక్కారని, వొళ్ళు బార్తున్నవాని చైనా వారితావం. అందుకని బెల్టుల తయారీకి తగినట్లు మన పరిశ్రమలను మార్చి, పన్నబడి పటకా లిగించి మందడుగు వేద్దామా? ఎక్కడికి? మన సమాదులవద్దకా? అయినా చైనా కార్మికులను పిలిచి అన్నం కావాలో యుద్ధం కావాలో అడగండి. అన్నమే కావాలంటారు."

శ్రీ గోయుల్లా ప్రసంగిస్తూ చైనా - రష్యా తగాదా చర్చకు ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ జరగాలన్న ప్రతిపాదనను సమర్థించారు. చైనాపార్టీ యథార్థ పరిస్థితులను గమనించక, పిడివాదాన్నే పట్టుకు వేలాడుతోందని, పైగా దానినే అన్నిపార్టీల వెత్తిన రుద్దాలని చూస్తోందని విమర్శించారు. "క్రుశ్చేవ్‌ను చైనావారు రివిజనిస్టుగా వర్ణిస్తున్న తీరుచూస్తే అసలు రెవిజన్‌కూడా రివిజనిస్టే అయివుండాలేమో!" అన్నారు. మంత్రి హస్తం చూపడంతో విప్లవం రావడానికి పరిస్థితులు స్పష్టించబడవని స్పష్టీకరించారు.

ఉభయపక్షాల మధ్య కాల్పులు ప్రారంభం కావటానికి ముందున్న కార్యక్రమం ప్రకారం గస్తీచర్యలు పునరుద్ధరింపబడతవి.

ప్రైవేట్ టీచర్లు

పెంషన్ ఏర్పాటుకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: రాష్ట్రప్రభుత్వాలు, ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు పింఛను సదుపాయాన్ని ప్రవేశపెట్టే విషయంలో యీ సంవత్సరానికి జయ్యే ఖర్చులో 50 శాతం కేంద్రం భరిస్తుందని భారత విద్యాశాఖామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

ఈ సందర్భంలో ఢిల్లీలోని ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ ప్రతినిధి వర్గం ఒకటి తనను కలుసుకున్నట్లు శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. ఈ విషయాన్ని గురించి పరిశీలన జరుగుతున్నదన్నారు.

ఈ పథకాన్ని ఢిల్లీకి వర్తింపజేయటానికి శాసనం తీసుకురావలసిన్నట్లు శ్రీ చాగ్లా తెలిపారు.

ఇదేవిధమైన శాసనాన్ని రాష్ట్రాల్లో కూడా ఎందుకు ప్రవేశపెట్టరాదన్న ప్రశ్నకు విద్య, రాష్ట్రానికి సంబంధించిన విషయమని, అలాంటిచట్టంచేసే అధికారం కేంద్రానికి లేదని ఆయన వివరం చేశారు. అయితేకేంద్రం రాష్ట్రాలకు సలహామాత్రం యివ్వగలదన్నారు.

ప్రైవేటు పాఠశాలలు దుర్భరపరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వాలదృష్టికి యిదివరకే తెస్తున్నానంటూ, పింఛను సదుపాయానికి సంబంధించిన ఏ పథకానికైనా 50 శాతం కేంద్రం భరిస్తుందని తెలిపి ఉన్నానని శ్రీ చాగ్లా చెప్పారు.

కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖ

గస్తీచర్యల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: యుద్ధ విరమణ రేఖకు సమీపంలోని శ్మశానవాటిక ప్రాంతంలో గస్తీచర్యలు నిర్వహించటంపై, భారత పాకిస్తాన్ ప్రాంతీయ సేనానుల సమావేశంలో ఒక ఒడంబడిక కుదిరినట్లు నేడిక్కడికి అందిన వార్తలమీద్వారా తెలియవచ్చింది.

జమ్మూలో నెలరోజులకిందట 18 మైళ్ల దూరంలో ఉన్న సుచేత్‌ఘర్ వద్ద ఏర్పాటైన యీ సమావేశం ఆరుగంటలసేపు జరిగింది. పాకిస్తాన్ సేనాని మేజర్‌జనరల్ ఖాజా మహ్మద్ ఖాన్, భారతసేనాని మేజర్ జనరల్ ఎం. ఎల్. దాఫా, సమితి ప్రతినిధి కర్నల్ డి. హాంటర్ యీ ఒడంబడిక పత్రంమీద సంతకాలు చేశారు.

పయాల్‌కోట్, జమ్మూలోని సమితి పర్యవేక్షకులుగూడా యీ సమావేశానికి హాజరైనారు. ఈ ఒడంబడిక ప్రకారం జనవరి 25 న గస్తీచర్యలు పునరుద్ధరింపబడతవి.



ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఈనెల 10 న లేదీన మునిసిపల్ సహకార సంఘం తాలూకు సహాయ నిధినుంచి తొమ్మిదిమంది రిక్షా-అయిన ఉద్యోగులకు 9000 రూపాయల వరకు బహూకరించారు. అందులో ఒకరు నిధి స్వీకరిస్తూ ఉండగా తీసిన ఫోటో ఇది.

కాంబోడియా తాటస్థ్యరక్షణ

బ్రిటన్‌కు భారత్ లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: కాంబోడియా తాటస్థ్యానికీ, ప్రాదేశిక సమగ్రతకూ హామీ ఇచ్చేందుకు నెనుకటి ఇండోచైనా విషయంలో జెనీవాలో జరిగినటువంటి 14 దేశాల మహాసభను సమావేశపరచవలసిన ఆవశ్యకతను తెలియచేరుస్తూ భారత ప్రభుత్వం బ్రిటన్ ప్రభుత్వానికి ఈ మధ్య ఒక లేఖ వ్రాసింది. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి నేడు వెల్లడించారు.

జూదాల చట్టంక్రింద మాజీమేయరుకు జుల్మానా

మద్రాస్, ఏప్రిల్ 16: డి. యం. కె పార్టీకి చెందిన మాజీమేయరు శ్రీ అబ్దుల్ ఖాదర్‌కు, మరో 17 మందికి నగర మాజిస్ట్రేటుకోర్టులో జూదము చట్టముక్రింద తలో రు 35 లు జుల్మానా విధించబడింది.

యంత్ర నిర్మాణ రంగంలో అమెరికన్ ప్రైవేట్ పెట్టుబడులు

వాషింగన్ వ్యాపారబృందానికిసుబ్రహ్మణ్యంసూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: అమెరికన్ ప్రైవేటు కంపెనీల పెట్టుబడులు భారత్‌కు సంతోష కారణమనీ, యంత్ర నిర్మాణంలాంటి మూలాధారమైన పరిశ్రమల్లో కొన్ని ప్రత్యేకంగా ఎన్నిక చేయబడిన రంగాలకు యీ పెట్టుబడులు పెట్టటం వాంఛనీయమనీ, ఉక్కు గనులు, భారీ ఇంజనీరింగ్ శాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

రాంచీజిల్లాలో భారీఇంజనీరింగ్ కర్మాగారం, ఉక్కు ఫ్యాక్టరీలకు తదితర పరిశ్రమలకు కావలసిన యంత్రాల నన్నిటినీ తయారుచేయజాలదని, భారత పర్యటనకు వచ్చిన అమెరికన్ వ్యాపార ప్రముఖులతో మాట్లాడుతూ మంత్రి తెలిపారు.

ఉక్కు, యంత్ర పనిముట్లు తదితర భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలకు సంబంధించి, యిప్పుడు అమల్లో ఉన్న, ముందుముందు అమలు జరుగనున్న ఆనేక ప్రాజెక్టులనుగురించి అమెరికన్ వ్యాపార బృందానికి మంత్రి సమగ్రంగా తెలియజేశారు. ఈ రంగాల్లో గిరాకీ రోజురోజుకు హెచ్చుతున్నదనీ దానిని తట్టుకోటానికి ఉత్పత్తిని శీఘ్రంగా పెంచవలసి ఉన్నదనీ అన్నారు. ఉక్కు, విద్యుత్తు, ఎరువులు-యీ మూడూ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలని పేర్కొంటూ దేశంయొక్క అభివృద్ధి యీవాటిని వృద్ధిపరుచుకొనటంమీదనే ఆధారపడి ఉన్నదన్నారు.

అమెరికన్ వ్యాపారబృందం భారత పారిశ్రామికవేత్తలతోనూ, అటుతరువాత మధ్యాహ్నం ఆర్థికశాఖ సమన్వయ విభాగం కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం మొదలుగాగల సీనియర్ ఉద్యోగులతోను చర్చలు జరిపారు.

తమ శాఖలోనూ వేరే విభాగాలను ఏర్పాటు చేస్తున్నట్లుకూడా చెప్పారు.

పరిపాలనా సంస్కరణలశాఖ నొకదానిని ఏర్పరుస్తున్నాము. పరిపాలనపై ప్రజలకుగల ఫిర్యాదులను పరిశీలించే యంత్రాంగాన్ని ఈ శాఖ ఏర్పరుస్తుంది. విద్య, ఆరోగ్యం వగైరా శాఖలను కేంద్రం ఆధీనం చేసేవిషయమై, రాష్ట్రప్రభుత్వాలను సంప్రతించాము. వారి భావాలు మొత్తంమీద సముఖంగానేవున్నాయి. ఈ విషయంలో తగుచర్యలు తీసుకోవటానికి పార్లమెంటు ముందుకు త్వరలోనే రాగలమని ఆశిస్తున్నామ అని శ్రీ హాథీ అన్నారు.

రాష్ట్రాలకు అవసర సమయంలో సహాయపడేందుకు సాయుధ పోలీసుబలగాన్ని పెంపొందించదలచినట్లు ఆయన చెప్పారు.

'డాంగే లేఖలు' అనబడుతున్నవాటి నిజానిజాలు నిర్ణయించే బాధ్యత ప్రభుత్వం వహించజాలదన్నారు.

దేశంలో నేరాలసంఖ్య నానాటికి తగ్గుతోందనీ, అయితే ప్రభుత్వం అలసత్వంచూపక నేరాలు కనుగొనేందుకు కొత్తకొత్త పద్ధతులు ఆచరణలోకి తెస్తున్నదనీ అన్నారు.

న్యాయ నిర్ణయంలో జాప్యం తొలగింపుపట్ల శ్రద్ధ

లోక్‌సభలో జైసుఖ్‌లాల్ హాథీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: న్యాయ నిర్ణయంలో జరుగుతున్న జాప్యాల విషయంలో ప్రభుత్వం చాలా ఆందోళనపడుతున్నదనీ, దానిని త్వరితపరిచేందుకు చర్యలు తీసుకొంటున్నారనీ దేశీయ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి జైసుఖ్‌లాల్‌హాథీ నేడు లోక్‌సభలో తెలిపారు.

తమశాఖ భర్తీపద్ధతిపై చర్చలో కలుగజేసుకొంటూ శ్రీ హాథీ న్యాయసంస్కరణల విషయం చూసేందుకు న్యాయశాఖలోనూ, పరిపాలనా సంస్కరణలశాఖ నొకదానిని ఏర్పరుస్తున్నాము. పరిపాలనపై ప్రజలకుగల ఫిర్యాదులను పరిశీలించే యంత్రాంగాన్ని ఈ శాఖ ఏర్పరుస్తుంది. విద్య, ఆరోగ్యం వగైరా శాఖలను కేంద్రం ఆధీనం చేసేవిషయమై, రాష్ట్రప్రభుత్వాలను సంప్రతించాము, వారి భావాలు మొత్తంమీద సముఖంగానేవున్నాయి. ఈ విషయంలో తగుచర్యలు తీసుకోవటానికి పార్లమెంటు ముందుకు త్వరలోనే రాగలమని ఆశిస్తున్నామ అని శ్రీ హాథీ అన్నారు.

రాష్ట్రాలకు అవసర సమయంలో సహాయపడేందుకు సాయుధ పోలీసుబలగాన్ని పెంపొందించదలచినట్లు ఆయన చెప్పారు.

'డాంగే లేఖలు' అనబడుతున్నవాటి నిజానిజాలు నిర్ణయించే బాధ్యత ప్రభుత్వం వహించజాలదన్నారు.

దేశంలో నేరాలసంఖ్య నానాటికి తగ్గుతోందనీ, అయితే ప్రభుత్వం అలసత్వంచూపక నేరాలు కనుగొనేందుకు కొత్తకొత్త పద్ధతులు ఆచరణలోకి తెస్తున్నదనీ అన్నారు.

కేరళకాంగ్రెసు అధ్యక్షుని రాజీనామా లేఖ

తా మింతవరకు చూడలేదని కామరాజ్

త్రివేంద్రం, ఏప్రిల్ 16: కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. పి. మాధవన్ నాయర్, రాజీనామా లేఖను తాము ఇంతవరకు చూడలేదని, అందువల్ల దానిపై నిర్ణయం ఏమీ జరుగలేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజు నేడు ఇక్కడ చెప్పారు.

"ఉత్తరంలో ఏ మున్నదో చూడకుండా నిర్ణయానికి వచ్చేది ఎట్లా" అని పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానము ఇస్తూ శ్రీ కామరాజు చెప్పారు.

శ్రీ మాధవన్ నాయర్ ఉత్తరములో ఏమున్నదీ అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం తమకు వ్రాయలేదని, బహుశా అంత ప్రధానమైన విషయంగా భావించి వుండకపోవచ్చని ఆయన అన్నారు. అందుకోసము ఢిల్లీకి వరుగెత్తుకొని వెళ్లవలసిన అవసరం లేదనీ, కొద్దిగా ఆలస్యమైనా మునిగిపోయేది ఏమీ లేదని శ్రీ కామరాజు అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు ఇవాళ ఉదయం బయలుదేరి విమానములో మద్రాస్ వెళ్లారు.

గోదావరి వంతెనపట్ల కేంద్రం వైఖరికి నిరసన

తూర్పు గోదావరిజిల్లా పరిషత్తు తీర్మానం

(స్వకీయ విలేఖరి)

నాకినాడ, ఏప్రిల్ 15: "గోదావరిపై రైలు-రోడ్డు వంతెన నిర్మాణానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వము లోపిపోయేటట్లు ప్రత్యేకంగా తూర్పుగోదావరి ప్రజలకు, సమస్తగా ఆంధ్ర ప్రజానీకానికి ఆందోళన కలిగిస్తున్నది. ఉత్తర, దక్షిణ కారణాలను కలిపే యీ వంతెన ప్రాముఖ్యతనుబట్టి కేంద్ర ప్రభుత్వమువారు తమ నిర్ణయాన్ని పునరాలోచించి, ప్రస్తుత ప్రదేశాల గుండాలోనే యీ స్కీము మంజూరు చేయాలనీనిరసిస్తూ ఈ తీర్మానము ప్రవేశపెట్టారు. ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చుటకుగాను కేంద్ర ప్రభుత్వము శక్తివంచనలేక పాటుపడి ఈ స్కీము మంజూరు అయ్యేటట్లు చూడాలి." అన్న తీర్మానం శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, ఎం. ఎల్. ఏ., ప్రతిపాదించగా, శ్రీ దంటు భాస్కరరావు, ఎం. ఎల్. ఏ, బలపరచగా శ్రీ తోట రామస్వామి, ఎం. ఎల్. సి., అధ్యక్షత క్రింద జరిగిన తూర్పు గోదావరిజిల్లా పరిషత్తు మీటింగులో ఏకగ్రీవముగ ఆమోదింపబడింది.

దేశవిభజనకు సంబంధించిన యీ జాతీయ రహదారి నిర్మాణ పథకమును యీ సమయములో నిరాకరించుట చాల అన్యాయమని డా. టి. కనకరాజు, ఎం. ఎల్. సి, చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖను, కేంద్ర ప్రణాళికసంఘ సభ్యులు త్రివయిగ విమర్శించారు. తూర్పుగోదావరికి కోటిరూపాయలు ఉన్నదనీ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయకపోతే, రైల్వే, రహదారి మంత్రుల అభిప్రాయము పొందాక, ఆర్థిక హత్య అన్నట్టు శోచనీయ మనీ, కేంద్రము నిష్పక్షపాత బుద్ధితో వ్యవహరించాలని సభ్యులు కోరారు.

మూడవ ప్రణాళిక కాలమున కొత్త కారుబీం ప్లాంటును ఆర్థికసమస్యలు చేయకూడదనీ, పరిశ్రమ సర్కార్ నెలకొల్పే పక్షమున పరిశ్రమల రూపాలు ఇంకా ఇవ్వాలనీ ఆంధ్ర ప్రభుత్వం ఆర్థికశాఖ మంత్రి అభిప్రాయం మిచ్చినందున, ఈ జిల్లాలో ఒక పబ్లిక్‌స్కూల్ ప్రారంభించుటకుగాయబడిన నలుగురు శ్రీ తోట రామస్వామి, రెడ్డి నాయుడు, శ్రీ దంటు భాస్కరరావు, శ్రీ రాజా వి. వి. కృష్ణంరాజు బహదూర్, డాక్టర్ టి. కనకరాజు గార్లలో ఒక కమిటీని నియమించాలనే శ్రీ ఆర్. రామలింగ రాజుగారి తీర్మానము అంగీకరింపబడింది.

రాబోయే సంవత్సరానికి ఎన్నికలలో ఒకటి కంటే ఎక్కువ మంది అభ్యర్థులు కలిపివేసే ప్రభుత్వ ప్రతిపాదనను జిల్లాపరిషత్తు వ్యతిరేకిస్తూ తీర్మానించింది. ఈ తీర్మానానికి కలెక్టర్, శాసనసభ్యులు తటస్థముగనుండిరి.

నాగార్జున ప్రాజెక్టుకు సాలీనా రు 15 కోట్లు

కేటాయించాలని కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తి: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశాభావం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక)

నరసరావుపేట, ఏప్రిల్ 16: "నాగార్జునసాగర్ ప్రాజెక్టు అమలును శీఘ్రగతిని పూర్తి చేసేందుకుగాను సాలీనా రు 10 కోట్లకు బదులు రు 15 కోట్లు కేటాయించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తిచేసింది. ఇందుకు కేంద్రప్రభుత్వము అంగీకరిస్తుందని ఆశిస్తున్నాను," అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గతరాత్రి ఇక్కడ చెప్పారు.

ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన మున్సిపల్ హయ్యర్ సెకండరీస్కూలు ఆవరణలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో మాట్లాడుతూ, 4 వ పంచవర్ష ప్రణాళిక రెండవ సంవత్సరాంతానికి మంచినీటి సరఫరాలేని గ్రామము వుండదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు, అవసరాలను తీర్చుకునేందుకుగాను ఎక్కువగా పండించాలని రైతులకు విజ్ఞప్తిచేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: "అన్నిరంగాలలో ఉత్పత్తి 10 నుండి 20 రెట్లు పెరిగింది. అయినప్పటికి యింకా కొఱతవున్నది అందుకు కారణము వినియోగం పెరగడమే, వినియోగం పెరగటం అభివృద్ధి సూచకము.

ప్రజలలో కొంత అసంతృప్తి వున్నది నిజమే. ప్రజలు వున్నదాంతో తృప్తిచెందే భావాన్ని ఆలవర్చుకోవాలి.

ఆహారధాన్యాల వర్తకులు హర్తాలను ఉపసంహరించుకోవడము ప్రసంసనీయమైన విషయము, పరిస్థితి చెడుల్కొనేందుకు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వము వెనుదీయదని హెచ్చరిస్తున్నాను.

శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ,, అన్ని వర్గాల ప్రజలలో మొత్తం మీద అసంతృప్తి వున్నదనీ స్వాతంత్ర్యానంతరము హఠాత్తుగా అంతా మారుతుందని ప్రజలు భావించడమే ఇందుకు కారణమనీ, దశల వారీగా మాత్రమే అభివృద్ధి సాధించబడుతుందనీ చెప్పారు.

సమావేశానికి సుమారు 50 వేలమంది హాజరయ్యారు. అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీయుతులు అప్పాటి వెంకట్రావయ్య, బి. సి. గురుమూర్తి (పంతులు), బ్రహ్మయ్య, ఎస్. సిద్ధారెడ్డి, పి. తిమ్మారెడ్డి, కె. వెంకటరెడ్డి గార్లను ఘనంగా పూలతో సత్కరించారు. ఈ ఊరేగింపు 1 మైలు దూరమున 2 గంటలసేపు సాగింది. వీధులన్నీ టూబులైట్లతోను, స్వాగత తోరణాలతోను చక్కగా అలంకరించి జడివాని పూలతోనూ సందర్శకులు వలుచుట్టు నాయకులందరికి హారతి పట్టారు. ప్రజలుకట్టిన పూలతో గదవు జరిపారు. నృత్యప్రదర్శనలు తదితర వినోద ప్రదర్శనలు జరిగాయి.

పండిత డి. గోపాలాచార్యులవారి
ఔషధామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

మా కలలు పంట కాస్సెల్స్ ఫ్యాన్/
ఎక్కువ గాలినిచ్చే రకరకాలు
ఇప్పటికే మీరు కాస్సెల్స్ ఫ్యాను కలిగి వుండకపోతే, ఇప్పుడు ఒకదాన్ని తీసికొని ఆ సుఖం పొందండి. దీర్ఘకాలం మన్నిక, అద్భుతమైనవేసే రెగ్యులేటర్‌కలిగినవి, ఎక్కువగా గాలినిచే అనేక రకరకాల, ఫ్యాన్లలో ఒకదాన్ని ఎంచుకోండి.
కాస్సెల్స్ సీలింగ్ ఫ్యాన్లు. రింక్స్ 900 మి.మి. సూపర్ రింక్స్ 1200 మి.మి. ఎయిర్ మాస్టర్ 1400 మి.మి. & 1500 మి.మి. కాస్సెల్స్ పేబుల్, టేబుల్ & పెడస్టల్ 400 మి.మి. కాస్సెల్స్ ఎయిర్ వర్క్స్ టేబుల్ 450 మి.మి. & 600 మి.మి. డి.సి. ప్రాంతాలకు డి.సి. ఫ్యాన్లు కూడా కలవు.
అమ్మకందార్లు:
ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్, లక్డీకాపూల్ రోడ్, హైదరాబాద్.
Aeron BE-158 TE



6 వవారం RF రఘుదాస్ ఫిలిమ్స్
కలవారి కోడలు
నిర్మాత-దర్శకుడు కే. రామారావు
— Vijaya Publicities



కూల్ సిగరెట్లలోని సాటిలేని 'మిరకిల్' ఫిల్టర్
గొంతు నుసనుసను గొని తెచ్చేతాను, నికోటిన్లను అడ్డగించి ఏర్పరుచూర్చిన అసలైన పొగాకు సువాసనను మెంథాల్‌తో సహా తాజాగా రానిస్తుంది.
ప్రతి కూల్ సిగరెట్టును కాల్చినప్పుడు యీ విధంగా గొంతును, నోటిని శుభ్రపరిచి సుఖదానంద మిచ్చును
70 న.పైకు 20
మెంథాల్ మిస్ట్
20 CIGARETTES
Menthol Mist
Cool
FILTER TIPPED
C-12 Ta

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.